పుష్కరాల నాటికి కాళేశ్వరం ఆలయ పనులు పూర్తి



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 30 అక్టోబరు, 2026 | పేజీలు :08

'బండ్' అభివృద్ధి పనులు వేగవంతం కావాలి

కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్ పాయి పనులను పరిశీలించిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, జిడబ్ల్యుఎంసి కమిషనర్ వెంకన్న



ప్రజాపక్షం/హనుమకొండ : జిల్లా వాసులకు ఆహ్లాద వాతావరణం అందించేందుకు చేపట్టిన వడ్డేపల్లి బండ్ అభివృద్ధి పనులు మరింత వేగవంతంగా జరగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్ పాయి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గురువారం వడ్డేపల్లి బండ్ పై క్షేత్ర స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బండ్ అభివృద్ధి పనులలో భాగంగా చేపట్టిన రిటైనింగ్ వాల్, గ్రిల్స్, టైల్స్, వాష్ రూమ్, లైటింగ్, పెయింటింగ్, జిమ్, కాంపౌండ్ వాల్, తదితర పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు.బండ్ కింద ఏర్పాటు చేసే ఫుడ్ జోన్స్ దగ్గర ఉండే సీటింగ్, వాల్ పెయింటింగ్, గ్రీనరి, పిల్లల ఆట స్థలం వద్ద ఏర్పాటు చేయాల్సిన అంశాలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... బండ్ అభివృద్ధి పనులలో భాగంగా ఫుడ్ కోర్ట్ కు కలర్స్ వేయించాలని, వాటి కి సంబంధించిన ప్రతిపాదనలను త్వరగా అందజేయాలన్నారు. బండ్ పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండేందుకు గ్రీనరీని ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ దీపాలు, వాటికి సంబంధించిన పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ రవికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



ప్రజాపక్షం/ తొర్రూరు : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అంకితభావంతో ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొర్రూరు కాంగ్రెస్ పట్టణ కమిటీని ప్రకటించారు. నూతన కమిటీ ప్రతినిధులను ఎమ్మెల్యే సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసి వారికి అవగాహన కల్పించాలన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీలో బడుగు, బలహీన వర్గాలకే అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేలా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలన్నారు. అనంతరం తొర్రూరు పట్టణ కమిటీని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా ముద్దసాని సురేశ్, మహిళా అధ్యక్షురాలుగా వెలుగు మహేశ్వరి, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా మంగళపల్లి స్వామి, ఎస్టీ సెల్ అధ్యక్షులుగా ధరావత్ దేవేందర్, బీసీ సెల్ అధ్యక్షులుగా భూసాని రాము, కిసాన్ సెల్ అధ్యక్షులుగా గుర్రాల మహేందర్, పట్టణ ఉపాధ్యక్షులుగా కర్ర అశోక్‌రెడ్డి, తూర్పాటి రాంబాబు, అనిత, పట్టణ ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి రమేశ్‌గౌడ్, మంగళపల్లి సోమయ్య, చింతల సందీప్, కార్యదర్శిగా గుమ్మడవెల్లి శ్రీను, యశోద, జాటోతు బీకు, కందుకూరి హరిప్రసాద్, నడిగడ్డ మధు, పోరెడ్డి మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా పేర్ల రాములమ్మ, రెడ్డబోయిన రవి, తాటికాయల రాణి, సిరికొండ భవాని, అలువాల శ్రీకాంత్, జలగం రమేశ్, గూడెల్లి రేణుక, జాటోతు శ్రీనులను నియమించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్, వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, కౌన్సిలర్లు ముద్దసాని సురేశ్, జాటోతు భద్రునాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరు రవీంద్రాచారి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష తదితరులు పాల్గొన్నారు.

ఎండిపోయిన పంట..

తీరని వేదనతో గుండె ఆగిన రైతు



ప్రజాపక్షం/మనోహరాబాద్: ప్రకృతి వైపరీత్యాలు మరియు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు అన్నదాతలను తీవ్ర ఆవేదనకు గురిచేస్తున్నాయి.ఒకవైపు ఎల్నినో ప్రభావంతో వర్షాలు సరిగా కురవకపోవడం, మరోవైపు కరెంట్ లేక బోరు నుంచి నీరు రాక పోవడంతో తాను ఎంతో కష్టపడి సాగు చేసిన పంట పూర్తిగా ఎండిపోయింది. కండ్లముందే పంట ఎండుకుపోవడాన్ని చూసి తీవ్ర మనోవేదనకు గురైన ఓ రైతు గుండె ఆకస్మికంగా ఆగిపోయింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సాదు నర్సింలు (55) తనకున్న ఎకరన్నర పొలంలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈసారి ఎల్నినో కారణంగా పంట పూర్తిగా ఎండిపోవడాన్ని తట్టుకోలేకపోయిన ఆయన, తీవ్ర మనోవ్యథతో గుండెపోటుకు గురై గురువారం మృతి చెందాడు.అన్నదాత ఆకస్మిక మృతితో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది.

గిరిజన మహిళా సర్పంచ్‌పై దాడి.. మారని అధికార వైఖరి!

కేసును నీరుగార్చేందుకు డిఎస్పీ స్థాయిలోనే విచారణకు బ్రేకులు?* స్థానిక ఎమ్మెల్యే తీరుపై భగ్గుమంటున్న బాధితులు, పార్టీ శ్రేణులు * చిన్న ఎల్లాపురం సర్పంచ్ నీలా బాలు పార్టీ మార్పు తప్పదా?

మహబూబాబాద్‌లో రాజుకున్న రాజకీయ సెగ!



ప్రజాపక్షం/గూడూరు; మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని గిరిజన లంబాడి మహిళ సర్పంచ్‌పై జరిగిన దాడి ఘటన తీవ్రదుమారం . స్థానికుల కథనం ప్రకారం ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకున్న ఒక మహిళా ప్రజాప్రతినిధిపై అమానుషంగా దాడి జరిగితే బాధితురాలికి అండగా నిలవాల్సిన అధికార యంత్రాంగం రాజకీయ నాయకత్వం అనుసరిస్తున్న తీరు పలు అనుమానాలకు తావిస్తోంది. చిన్న ఎల్లాపురం సర్పంచ్ నీల బాలుపై దాడి జరిగి రోజులు గడుస్తున్నా స్థానిక ఎమ్మెల్యే నుంచి ఆశించిన స్థాయిలో స్పందన కరువవ్వడం ఇప్పుడు నియోజకవర్గంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బాధిత మహిళ సర్పంచ్‌కు న్యాయం చేయాల్సిన ఎస్సి,ఎస్టిఅట్రాసిటి కేసు దర్యాప్తు ను ఉద్దేశపూర్వకంగానే నీరుగారుస్తునే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఉన్నత స్థాయి ఒత్తిళ్ల కారణంగానే డిఎస్పి స్థాయిలోనే విచారణ ముందుకు సాగకుండా బ్రేకులు వేస్తున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి నిందితులను కాపాడేందుకు తెరవెనుక జరుగుతున్న మంత్రాంగాలు ఖాకీల పనితీరుపై మచ్చ తెచ్చేలా ఉన్నాయని ప్రజా సంఘాలు స్థానికులు మండిపడుతున్నారు.సొంత పార్టీకి చెందిన మహిళా సర్పంచ్‌పై దాడి జరిగితే తక్షణమే స్పందించి అండగా నిలవాల్సిన స్థానిక ఎమ్మెల్యే మౌనం వహించడం వెనుక మర్మమేంటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.బాధితురాలికి బాసటగా నిలవకపోగా పరోక్షంగా ఇతర నాయకులకే సహకారం అందుతోందన్న ప్రచారం పార్టీ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తిని రాజేసింది.మహిళా ప్రజాప్రతినిధికే రక్షణ లేనప్పుడు సామాన్యులు పరిస్థితి ఏమిటని కేడర్ బాహాటంగానే ప్రశ్నిస్తోంది. ఆత్మాభిమానం దెబ్బతిన్న చోట కొనసాగలేక ఆమె పార్టీ మారేందుకు సిద్ధమవుతున్నారని ఇప్పటికే ఇతర ప్రధాన పార్టీల ముఖ్యనేతలతో సంప్రదింపులు జరుపుతూన్నారనే వార్తలు రాజకీయ వర్గాల్లో గుప్పుమంటున్నాయి. ఈపరిణామాలు గూడూరు మండలంలో అధికార పార్టీకి కోలుకోలేని రాజకీయ నష్టాన్ని మిగిల్చేలా కనిపిస్తుపన్నాయి.

మల్లన్నసాగర్ భద్రతతో చెలగాటమా?

రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ఆగ్రహం



ప్రజాపక్షం/కొండపాక: నిబంధనలకు విరుద్ధంగా మల్లన్నసాగర్ కట్ట సమీపంలో భారీ పేలుళ్లు జరుపుతూ, ప్రాజెక్టు భద్రతను ప్రమాదంలోకి నెడుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. గురువారం కుకునూరుపల్లి మండలం తిప్పారం వద్ద కట్టను, పేలుళ్లు జరుగుతున్న ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ, మూసీ ప్రాజెక్టు పనుల పేరిట 40 మీటర్ల ఎత్తున్న కట్టకు కేవలం 150 మీటర్ల లోపే జలమండలి అధికారులు రాత్రివేళల్లో అనుమతులు లేకుండా బ్లాస్టింగ్‌లు చేస్తున్నారని మండిపడ్డారు. నిబంధనల ప్రకారం 400 మీటర్ల దూరం వరకు పేలుళ్లకు అనుమతి లేదన్నారు. ఈ పేలుళ్ల ధాటికి కిలోమీటరు దూరంలోని తిప్పారంలో ఇళ్లు నెరెలు బారాయని, కట్ట నుంచి సీపేజీ (నీటి లీకేజీ) పెరిగిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పనులు ఆపాలని ఇరిగేషన్ శాఖ లేఖ రాసినా హెచ్ఎండబ్ల్యుఎస్‌ఎస్‌బి బేఖాతరు చేస్తోందన్నారు. అలాగే భూసేకరణలో అసైన్డ్, పట్టా రైతులకు సమానంగా ఎకరాకు రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి బహిరంగ లేఖ రాసినట్లు తెలిపిన హరీశ్‌రావు.. తక్షణమే బ్లాస్టింగ్‌లు నిలిపివేసి, కాంట్రాక్టు ఏజెన్సీపై నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టాలని, బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, సర్పంచ్ ఆకుల భద్రప్ప, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పశువుల తొట్టెల నిర్మాణ పనులు ప్రారంభించాలి



ప్రజాపక్షం/ఖానాపురం: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పశువుల తొట్టెల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఎంపిడిఒ వి అద్వైత సూచించారు. ఖానాపూర్ మండలం ధర్మరావుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని పల్లె ప్రకృతి వనం, దేవాలయ ప్రాంగణం వద్ద పశువుల తొట్టెల నిర్మాణానికి సర్పంచ్ ఎం వెంకన్నతో కలిసి ఆయన మార్కింగ్ పనులు చేపట్టారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పశువుల తొట్టెల నిర్మాణానికి అనువైన స్థలాలను గుర్తించి, మార్కింగ్ పూర్తి చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. అనంతరం ఖానాపూర్ గ్రామ పంచాయతీ నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పనుల పురోగతిని ఎంపిడిఒ పరిశీలించారు. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో నీటి వనరుల సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు జలసిరి పనులను మిషన్ మోడ్‌లో చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో నీటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, నీటిని వృథా చేసే వారిపై నిబంధనల ప్రకారం రూ.500 నుండి రూ.1000 వరకు జరిమానా విధించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో నీటి కొరత తలెత్తకుండా గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎంపిడిఒ వి అద్వైత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం వెంకన్న, ఉప సర్పంచ్, ఇసిఅరుణ్, టిఎ వీరబాబు, ఎఫ్ఎ కుమార్‌పాల్గొన్నారు.

సొంతింటి కలకు ఇందిరమ్మ ఇళ్లతో భరోసా



ప్రజాపక్షం/నెక్కొండ: నెక్కొండ పట్టణంలోని చెరువు బైపాస్ రోడ్డులో దొంగల లావణ్య అశోక్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ ప్రారంభించారు. అలాగే పత్తిపాక గ్రామంలో లావుద్య సుధాకర్‌కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రముఖ న్యాయవాది లావుద్య తిరుమల్ చౌహాన్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యేదొంతి మాధవరెడ్డి సహకారం, మార్గదర్శకత్వంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ, సొంతింటి కలను సాకారం చేసే దిశగా ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమాల్లో పత్తిపాక సర్పంచ్ లావుద్య సామ్య, వార్డు సభ్యురాలు లావుద్య కవిత మహేందర్, కుసుమ చెన్నకేశవులు, కొణిజేటి బిక్షపతి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ, జిల్లా ఒబిసి అధ్యక్షుడు రాచకొండ రఘు, బొమ్మరబోయిన రమేష్ యాదవ్, నేతుల సారంగపాణి యాదవ్, లావుద్య తరుణ్ చౌహాన్, లావుద్య రమేష్, లావుద్య వాచ్య, పాల్గొన్నారు.

చెరువు శివారు కబ్జా చేస్తే ఊరుకునేది లేదు

అక్రమంగా చెరువు శివారును చదును చేయడంపై తిమ్మాపూర్ ప్రజల ఆగ్రహం



ప్రజాపక్షం/ఎల్కతుర్తి : మా చెరువు శివారును కబ్జా చేయాలని చూస్తే ఊరుకునేది లేదని తిమ్మాపూర్ ప్రజలు, యువత ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా గుంటూరు పల్లె గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో తిమ్మాపూర్ శివారులోని ఊర చెరువును కబ్జా చేసి ఆక్రమించుకోవాలనే దురుద్దేశంతో పోచమ్మ తల్లి దేవాలయం నిర్మించడంతోపాటు, బోరు వేశారు. దానితో ఆగకుండా దసరాకు నాలుగు రోజుల ముందు ఊర చెరువు శివారులో భూమి చదును చేసి మొరం నింపారు. దీనిని ఖండిస్తూ తిమ్మాపూర్ సర్పంచ్ ముప్పు మానస మహేందర్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులను సంప్రదించి ఫిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సదానందం, జిపి కృష్ణ ఆ స్థలాన్ని పరిశీలించేందుకు బుధవారం గ్రామానికి రావడంతో తిమ్మాపూర్ గ్రామంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో ఆ స్థలానికి చేరుకొని తమ స్థలాన్ని కబ్జా చేసి ఆక్రమించాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. 5 5 ఎకరాలలో ఉన్న చెరువు కింద కింద 250 ఎకరాల సాగు భూమి ఉన్నది. అలాంటి చెరువును ఎవరి అనుమతి లేకుండా గుంటూరు పల్లె వాసులు ఇష్టం వచ్చినట్లు సుమారు రెండు ఎకరాల భూమిని కబ్జా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ చెరువు విస్తీర్ణంలోకి వచ్చి భూమి చదును చేసి మొరం పోసి కబ్జా చేయాలని చూస్తున్న గుంటూరు పల్లె గ్రామపంచాయతీ పాలకవర్గంపై చర్యలు తీసుకొని తమ భూమిని అన్యాక్రాంతంకాకుండాకాపాడాలని ప్రజలు అధికారులను కోరారు.

సహకార సంఘాన్ని సందర్శించిన ఎస్‌బిఐ ఆర్‌డి అధికారులు



ప్రజాపక్షం/భీమదేవరపల్లి : భారతీయ స్టేట్ బ్యాంక్‌కు చెందిన స్టేట్ బ్యాంక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (ఎస్బిఐ ఆర్‌డి), గచ్చిబౌలి, హైదరాబాద్ ఉన్నతాధికారులు బుధవారం ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సంఘాన్ని సందర్శించారు. వారికి సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ముల్కనూర్ సహకార సంఘం ఆవిర్భావం, అభివృద్ధి ప్రస్థానం, రైతు కేంద్రంగా చేపడుతున్న కార్యక్రమాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు.ఈ సందర్భంగా ఎస్బిఐ ఆర్ డి డిప్యూటీ జనరల్ మేనేజర్ (రీసెర్చ్ అండ్ అడ్మినిస్ట్రేషన్) అశోక్ కుమార్ ఝా, చీఫ్ మేనేజర్ (ఫ్యాకల్టీ) శ్రీ ధీరజ్ కుమార్, చీఫ్ మేనేజర్ (రీసెర్చ్) జి. శ్రీకాంత్ రెడ్డి సంఘాన్ని సందర్శించి, సంఘం చేపడుతున్న వ్యవసాయ రుణాల అందజేత, రైతులకు అవసరమైన వ్యవసాయ ఉత్పాదకాల సరఫరా, పంటల సేకరణ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ తదితర రంగాలలో ముల్కనూర్ సహకార సంఘం అమలు చేస్తున్న విధానాలను, రైతుల ఆర్థికాభివృద్ధికి సంఘం అందిస్తున్న సేవలను వివిధ కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు.గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, ఆర్థిక సమ్మిళిత అభివృద్ధి రంగాలలో శిక్షణ, పరిశోధన కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎస్బిఐ ఆర్డి సంస్థతో పరస్పర విజ్ఞాన మార్పిడి, ఉత్తమ సహకార విధానాల అధ్యయనం మరియు భవిష్యత్తులో సంస్థాగత సహకార అవకాశాలపై చర్చించారు.రైతుల సమష్టి కృషితో ముల్కనూర్ సహకార సంఘం సాధించిన అభివృద్ధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో సహకార సంస్థల పాత్రను ప్రతిబింబిస్తుందని ఈ సందర్శన సందర్భంగా చర్చించారు.

మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్, హోమియో పతి వైద్య సేవలు

ప్రజాపక్షం/హసన్ పర్తి: హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం నాగారం గ్రామంలో గ్రామ సర్పంచ్ సందరాజు లావణ్య సంతోష్ ఆధ్వర్యంలో గురువారం వికాస తరంగిణి సంస్థ సహకారంతో మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, హోమియోపతి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలకు క్యాన్సర్‌కు సంబంధించిన ప్రాథమిక స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా, అవసరమైన వైద్య పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. అలాగే హోమియోపతి వైద్యుల ద్వారా వైద్య సేవలు అందించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సందరాజు లావణ్య సంతోష్ మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యం, కుటుంబ ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. మహిళల్లో క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రారంభ దశలో గుర్తించడం ద్వారా సకాలంలో వైద్య సహాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తామని ఆమె అన్నారు .గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఆరోగ్య పరీక్షలు అందుబాటులోకి తీసుకురావడంలో వికాస తరంగిణి సంస్థ చేస్తున్న కృషిని సర్పంచ్ లావణ్య సంతోష్ తరంగిణి సంస్థ ఈ సందర్భంగా అభినందించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం సహకరించిన వైద్యులకు, సంస్థ ప్రతినిధులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సుమన వాణి, గ్రామపంచాయతీ కార్యదర్శి , ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లాడి తిరుపతిరెడ్డి, రావుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల ప్రక్రియ సులభతరం: కలెక్టర్

ప్రజాపక్షం/హనుమకొండ : గ్రావెల్ (మట్టి) తరలింపునకు సంబంధించిన అనుమతుల ప్రక్రియను సులభతరం చేసేందుకు సమగ్ర గ్రావెల్ నిర్వహణ విధానం (ఇంటిగ్రేటెడ్ గ్రావెల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్)ను అమల్లోకి తీసుకురానున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో సమగ్ర గ్రావెల్ మేనేజ్మెంట్ సిస్టం అమలు చేసేందుకు నూతన పోర్టల్ తీసుకువచ్చే అంశంపై మైనింగ్, రెవెన్యూ, సాంకేతిక అధికారులతో జిల్లా కలెక్టర్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. నూతనంగా అందుబాటులోకి తీసుకువచ్చే పోర్టల్ సంబంధించిన వివిధ అంశాలను గురించి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... నూతన విధానం అమల్లోకి రావడం ద్వారా చిన్న మొత్తాల్లో గ్రావెల్ అవసరమైన సందర్భాల్లోనూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని, త్వరితగతిన అనుమతులు పొందే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రహదారుల నిర్మాణం, రైతులు, ప్రజల అవసరాల మేరకు గ్రావెల్ తరలించేందుకు అనుమతుల ప్రక్రియను సులభతరం చేయడమే కొత్త విధానం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కొత్త పోర్టల్‌పై అవగాహన కల్పించేందుకు సిజిజి సాంకేతిక బృందం శనివారం జిల్లాకు రానుందని తెలిపారు. రెండు బ్యాచ్‌లుగా శిక్షణ కార్యక్రమం నిర్వహించి, తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, పంచాయతీ కార్యదర్శులకు వివిధ అంశాలను వివరించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా మైనింగ్ శాఖ ఏడి రామాచారి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు , సి సెక్షన్ సూపరింటెండెంట్ చల్లా ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి చర్లపల్లి సర్పంచ్ రేణుక

ప్రజాపక్షం/నడికూడ: పరకాల నియోజకవర్గం నడికూడ మండలం చర్లపల్లి గ్రామ సర్పంచ్ బండి రేణుక శంకర్ బిఆర్ఎస్ పార్టీని వీడి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా పలువురికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పాలన,అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి కోసం సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. చర్లపల్లి సర్పంచ్‌తో సహా పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం,కొత్త ఒరవడిక వస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.వీరితోపాటు బిఆర్ఎస్ నుండి బండి శివకృష్ణా,శరత్,రామస్వామి, నితిన్,నుమన్,గణేష్,రమాకాంత్ దాదాపు 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.

5వ డివిజన్‌లో ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశాల మేరకు 5వ డివిజన్ పరిధిలో అధ్యక్షుడు పున్నం చందర్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ఇన్‌చార్జి అయిన కుసుమ లక్ష్మీ నారాయణ నేతృత్వంలో ఏకశిలా కాలేజ్ అండ్ స్కూల్, లయోలా స్కూల్‌లో తిరిగి ఎమ్మెల్సీ ఫామ్స్ తీసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పండగ సాగర్, దాసరి సమ్మన్న, పూతాటి ప్రభాకర్, సోషల్ మీడియా విశాల్, మహేందర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నెక్కొండలో పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రం ప్రారంభం

ప్రజాపక్షం/నెక్కొండ: నెక్కొండలోని అంబేద్కర్ సెంటర్‌లో బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రాన్ని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్సి కన్వీనర్ అంబాల సుధీర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, ప్రజల తరుపున పోరాడే నాయకత్వానికి అవకాశం కల్పించాలని కోరారు. రానున్న ఎంఎల్‌సి ఎన్నికలలో బిజెపి బలపరిచే అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకొని పట్టభద్రులు వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదులో ఇబ్బందులు ఎదురైతే బిజెపి ఏర్పాటు చేసిన కేంద్రాన్ని సంప్రదించాలని, కార్యకర్తలు సహకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సి నియోజకవర్గ కోకన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు నాయిని అశోక్, మండల ఇన్‌చార్జి కుడికాల శ్రీధర్, మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు యాదవ్‌తో పాటు బిజెపి యువ మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కబడ్డి పోటీలకు ఎంపికైన గీతాంజలి డిజి స్కూల్ విద్యార్థులు

ప్రజాపక్షం/ నర్సంపేట: ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కబడ్డి పోటీలకు నర్సంపేట పట్టణంలోని గీతాంజలి డిజి స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఆ విద్యార్థులను గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు అభినందించారు. ఎస్‌జిఎఫ్ వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా ఓసిటి స్టేడియంలో నిర్వహించిన 70వ ఎస్‌జిఎఫ్ జిల్లా స్థాయి బాలుర అండర్ 17 కబడ్డి క్రీడా పోటీల్లో నర్సంపేట, ఖానాపూర్ జోన్ కి ప్రాతినిధ్యం వహించి ప్రథమ బహుమతి గెలుపొందిన కడుదూరి అభినయ్, అండర్ 14 సంవత్సరాల బాలుర కబడ్డీ పోటీల్లో ద్వితీయ బహుమతి గెలుపొందిన నర్సంపేట, ఖానాపూర్ జోన్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన వాంకుడోత్ రితీష్, బోడ మనీలు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఉమ్మడి జిల్లా కబడ్డి పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా వారిని అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో ప్రతిరోజు క్రీడా తరగతులు విద్యార్థులకు అందిస్తున్నామని, క్రీడారంగంలో కూడా విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించాలని, ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో వరంగల్ జిల్లా జట్టు నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర ,జాతీయ స్థాయి పోటీలకు ఎంపికావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి డిజి స్కూల్ అడ్వైజర్ రంగనాథ్, ప్రిన్సిపాల్ జంగా సింహాద్రి, అకాడమిక్ డీన్ గంధం స్వాతి దేవేందర్, ఎగ్జామినేషన్ ఇంచార్జ్ చిలుపూరి సంతోష్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు యాట రవికుమార్ ముదిరాజ్, వర్స అఖిల, ఉదయ్,దినేష్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరుల త్యాగాలు చిరస్మరణీయం: గూడూరు సిఐ

ప్రజాపక్షం/గూడూరు;విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం వావాలని గూడూరు సిఐ వినయ్ కుమార్ పేర్కొన్నారు. పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం గూడూరు పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ సైకిల్ ర్యాలీని ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణంలోని ప్రధాన కూడళ్ల గుండా సాగింది. ఈసందర్భంగా గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ దేశ అంతర్గత భద్రత ప్రజల ప్రాణ ఆస్తి రక్షణ మరియు నేరాల నియంత్రణలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమైంది



ని స్పష్టం చేశారు. విధి నిర్వహణే పరమావధిగా భావించి సమాజ రక్షణ కోసం ప్రాణాలను సైతం లుక్కచేయని వీరుల సేవలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతీపౌరుడిపై ఉందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కేవలం పోలీసులతోనే సాధ్యం కాదని ప్రజల సహకారం ఉన్నప్పుడే నేరరహిత సమాజ నిర్మాణం సులువవుతుందని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాల నివారణ మరియు మాదక ద్రవ్యాల (డ్రగ్స్) నిర్మూలనపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ పోలీసు శాఖకు బాసటగా నిలవాలని సిఐ పిలుపునిచ్చారు.ఈసైకిల్ ర్యాలీ ద్వారా పోలీసు ప్రజల మధ్య మైత్రీ బంధాన్ని బలోపేతం చేయడంతో పాటు యువతలో శారీరక దృఢత్వం ఆరోగ్యకరమైన జీవనశైలి సామాజిక స్పృహ పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.యువత చేదు వ్యసనాలకు దూరంగా ఉంటూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ రమేన్‌బాబు పోలీస్ అధికారులు సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు యువకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

బస్సుకోసం ఎదురు చూపులు

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలోని ఆలీంపూర్‌లో ఉదయం బస్సు ఆపకపోవడంతో బచ్చన్నపేట, మొండికుంట పాఠశాలలతోపాటు జనగామ కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. సిద్దిపేట నుంచి జనగామకు వెళ్లే బస్సులను ఎక్స్‌ప్రెస్ చేసి అతిపెద్ద గ్రామమైన ఆలీంపూర్‌లో స్టేజీ పెట్టకపోవడం పట్ల గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విఎస్ఆర్ నగర్‌లో కేవలం 500 జనాభా ఉంటే అక్కడ ఎక్స్‌ప్రెస్ బస్ స్టాప్ ఉందని, అదే ఆలీంపూర్‌లో స్టాప్ లేకపోవడం ఎంత వరకు సమంజసమన్నారు. ఉదయం వేళల్లో ఎక్స్‌ప్రెస్ బస్సులు నడపడం వల్ల విద్యార్థులు, వివిధ శాఖల ఉద్యోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై జనగామ డిపో మేనేజర్‌కు సమాచారం ఇచ్చి విన్నవించినా ఫలితం కన్పించడం లేదు. బస్సులు ఆపాలని డిఎం ఆదేశాలు ఇచ్చిన కొందరు డ్రైవర్లు అత్యుత్సాహంతో ఆలీంపూర్‌లో బస్సులు ఆపడం లేదని వాపోయారు. బస్సులు ఆపని డ్రైవర్లపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఉదయం 7:30 గంటలకు ఆలీంపూర్‌కు వచ్చే బస్సును ఆపాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన, రాస్తారోకో చేస్తామని గ్రామస్థులు హెచ్చరించడం జరిగింది.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా :మసూద్



ప్రజాపక్షం/బచ్చన్నపేట: కొడవటూర్ సిద్దుల గుట్ట స్వయంభూ సిద్ధేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధికి అవసరమైన నిధుల కెటాయింపు కోసం జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి దృష్టికి సమస్యలను తీసుకెళ్లి కృషి చేస్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ మసూద్ తెలిపారు. మండల కాంగ్రెస్ కార్యాలయంలో కొడవటూర్ దేవస్థాన చైర్మన్ ఈదులకంటి వెంకటరెడ్డి, పాలక మండలి సభ్యులు, మండల అధ్యక్షుడు మహ్మద్ మసూద్‌తో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధుల కెటాయింపు కోసం కొమ్మూరి ప్రతాప్ రెడ్డితో చర్చించి,అభివృద్ధి పనులు ముందుకు సాగేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరేష్, పాలక మండలి సభ్యులు నర్సింహులు, మల్లేశం, ఉమాపతి, జలేందర్, రాజయ్య, శాంతయ్య, సందీప్, ప్రభాకర్, కృష్ణ మూర్తి, నాయకులు గణపతి, సందీప్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరంపై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్‌కు లేదు

మేడిగడ్డపై సైకిల్ యాత్రతో రైతులను మోసం చేసే ప్రయత్నం

ప్రజాపక్షం/మహాదేవపూర్;కాళేశ్వరం ప్రాతజెక్టుపై మాట్లాడడానికి బిఆర్ఎస్ నాయకులు నైతిక హక్కు లేదని,ప్రాజెక్టు రీ డిజైన్ పేరుతో ప్రజా ధనాన్ని వృధా చేసారని,ఇప్పుడు సైకిల్ యాత్ర పేరుతో రైతులను మోసం చేయానికి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్‌మండల అధ్యక్షుడు కట్కం అశోక్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు,పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి పాత్రికేయులతో సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శన పేరుతో సైకిల్ యాత్ర నిర్వహించి రైతులను మోసం చేయడానికి మంథని,రామగుండం, భూపాలపల్లి ఎమ్మెల్యేలు పుట్ట మధు,కోరుకంటి రందర్,గంద్ర వెంకటరమణా రెడ్డి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.మేడిగడ్డ అన్నారం,సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో లోపాలు సాంకేతిక ఉన్నాయని మేడిగడ్డ పిల్లర్లు కుంగినప్పటికీ అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం మరమ్మత్తులపై తగిన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.ఈ ప్రాంత రైతులకు సాగు నీరు అందించడంలో గత ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.సైకిల్ యాత్ర పేరుతో రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఈ ప్రాంత రైతులకు నీరందించకుండా తమ నాయకుని ఫాంహౌజ్‌కు నీరు తరలించారంటూ విమర్శించారు. ప్రాజెక్టు నిర్మాణ లోపాలకు నైతిక బాధ్యత వహిస్తు కెసిఆర్ అప్పటి నీటి పారుదల మంత్రి హరీష్ రావు రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.ప్రభుత్వం, మంత్రి శ్రీధర్ బాబుపై అసత్యపు ఆరోపణలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు.ఈ సమావేశంలో సర్పంచ్ హసీనా బానో,ఉప సర్పంచ్ తుంగల శ్రీజ సంతోష్,కాంగ్రెస్ నాయకులు బుర్రి శివరాజ్,అస్రార్ ఖురేషి, వామన్ రావు,ఆకుతోట సుదాకర్,మోతెసోంబయ్య, కోట సమ్మయ్య,రాఘవేంద్ర,తడకల జగదీష్,దాగం సంతోష్,నయూమొద్దీన్,ఎజాస్, పాల్గొన్నారు.

కాంగ్రెస్ నూతన కమిటీ ప్రకటించిన ఎమ్మెల్యే

మండల అధ్యక్షుడిగా ధరావత్ సురేష్ నాయక్

ప్రజాపక్షం/కొడకండ్ల: కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ప్రకటించారు. పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కమిటీ సభ్యుల వివరాలను వెల్లడించారు. మండల అధ్యక్షుడిగా ధరావత్ సురేష్ నాయక్, ఉపాధ్యక్షుడిగా వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా నాగరాజు, వీర్య నాయక్, సుధాకర్, కార్యదర్శులుగా రమేష్, నరసింహ, తిరుపతమ్మ, సతీష్, హైమా, పరుశరాములు, కమిటీ సభ్యులుగా వెంకన్న, ప్రవీణ్ నాయక్, రమేష్, ఐలమ్మ, సునీత, ఉపేందర్, వెంకన్న, రాగ్యా నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా సోమారపు శ్రీకాంత్, ఎస్టి సెల్ అధ్యక్షుడిగా భూక్య శ్రీనివాస్ నాయక్, బిసి సెల్ అధ్యక్షుడిగా పసస శ్రీనివాస్ గౌడ్, మైనార్టి సెల్ అధ్యక్షుడిగా



ఎస్‌కె గఫూర్, కిసాన్ సెల్ అధ్యక్షుడిగా నాయిని కనకయ్య యాదవ్, మండల సేవాదల్ అధ్యక్షులుగా రమేష్ నాయక్, మహిళా అధ్యక్షురాలిగా గాజుల సుజాత నియమితులయ్యారు. నూతన కమిటీ సభ్యులను సత్కరించిన ఎమ్మెల్యే పార్టీ బలోపేతానికి సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విబి– జి రామ్ జి కూలీలకు పనులు కల్పించాలి

విబిజీ రామ్‌జి పనుల తనిఖీ చేసిన డిఆర్‌డిఎ పిడి బాలకృష్ణ



ప్రజాపక్షం/చిట్యాల: వికాస్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ్ పనులను కూలీలకు సక్రమమైన పద్ధతిలో కల్పించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి పోరిక బాలకృష్ణ అన్నారు. మండలంలోని జూకల్ గ్రామంలో గురువారం డిఆర్‌డిఎ పిడి పోరిక బాలకృష్ణ సందర్శించి విబిజి రామ్ జి జలసిరి ప్రోగ్రాంలో భాగంగా రైతుల పంట కుంట ఫార్మ్ పాండ్, కమ్యూనిటీ సోక్ పీట్స్ వర్క్స్‌ను రైతుల భూములలో కూలీలు పనిచేసిన తీరు తనిఖీ చేశారు. డిఆర్‌డిఎ పిడి బాలకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాం తాల్లోని నిరుపేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి గ్రామీణ స్వయం ఉపాధి పని కల్పించడమే లక్ష్యంగా ప్రవేశపెట్టిన ఈ పనిని మండల, గ్రామ స్థాయిలో ఉన్న అధికారులు కూలీలకు పనులు అందిం చే విధంగా, చేసిన పనులకు డబ్బులు వారి ఖాతాలలో పడే విధంగా చూసుకోవాలని ఆయన తెలిపారు. రైతులు కూడా ఈ జలసిరి సద్వినియోగం చేసుకోవాలన్నారు. పనులను కూలీలు కూడా సమయపాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలగొండ సంధ్యారాణి తిరుపతి,ఎపిఒఅబ్దుల్ అలీమ్, పంచాయతీ కార్యదర్శి నవీన్, సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ చిరంజీవి, స్రవంతి, మారి స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి మురళి, ఐకెపి సిసి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ అమలులో మాలలకు న్యాయం చేయాలి

ప్రజాపక్షం/తొర్రూరు : తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలులో భాగంగా గ్రూప్ 3 ఉద్యోగ నియామకాల రోస్టర్ విధానంలో మాలలకు న్యాయం చేయాలని మాల మహానాడు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు రాకేశ్ ఎనమాల అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శులు దాసరి ప్రకాశ్, గుర్రాల లింగయ్యతో కలిసి రాకేశ్ ఎనమాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాల, మాల ఉపకులాల జనాభాపై సమగ్ర సర్వే నిర్వహించి, వాస్తవ గణాంకాల ఆధారంగా రిజర్వేషన్ల అమలులో న్యాయమైన వాటా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర నాయకుడు గొడిశాల సంజీవరావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండాల భిక్షం, డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొప్పుల శ్రీనివాస్, మహేశ్, లక్ష్మి ప్రసన్నకుమార్, ఎడ్ల శ్రీనివాస్‌పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ఎం పోస్టుల ప్రొవిజనల్ మెరిట్ జాబితా విడుదల

ప్రజాపక్షం/భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో భర్తీ చేయనున్న 33 విభాగాలకు సంబంధించిన ఉద్యోగాల ప్రాథమిక మెరిట్ జాబితాను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ విడుదల చేసిందని డిఎంఅండ్‌హెచ్ఓసిహెచ్ మధుసూదన్ తెలిపారు. ఎఫ్25 నోటిఫికేషన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రాథమిక మెరిట్ జాబితాను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం ప్రచురించింది. ఈ జాబితాను జిల్లా అధికారిక వెబ్‌సైట్ www.bhoopalapally.telangana.gov.inతో పాటు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయ నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. ప్రాథమిక మెరిట్ జాబితాపై అభ్యంతరాలు ఉన్న అభ్యర్థులు తగిన ఆధారాలతో ఈ నెల 30 న సాయంత్రం 5 గంటలలోపు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. నిర్దేశిత గడువు ముగిసిన తర్వాత అందే అభ్యంతరాలను స్వీకరించబోమని స్పష్టం చేశారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాపక్షం/మంగపేట : తెలంగాణ రాష్ట్రపంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశానుసారం జిల్లా పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ పటేల్ సూచన మేరకు మండలంలోని చెరుపల్లి గ్రామంలో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు పార్టీ నాయకులతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు.ప్రజల అవసరాలను గుర్తించి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిపిఒ రాము, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంపెల్లి వీరస్వామి, బిసి సెల్ మండల అధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బసారీకారి హరికృష్ణ, పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, బోడ బొరయ్య, లొంక రాజు, బరపాటి నర్సింహారావు, రేషన్ షాప్ డీలర్ ముత్తినేని పాపారావు పాల్గొన్నారు.

మాదిగ హక్కుల దండోరా భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా ఎలుకటి రాజయ్య మాదిగ

ప్రజాపక్షం/టేకుమట్ల: మాదిగ హక్కుల దండోరా భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా ఎలుకటి రాజయ్య మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు కొంగరి శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కొంగరి శంకర్ మాదిగ మాట్లాడుతూ మాదిగ హక్కుల దండోరా సంఘం ఆశయాలు, సిద్ధాంతాలు, మాదిగ హక్కుల సిద్ధాంతాల పట్ల నిబద్ధతతో పనిచేస్తూ సంఘాన్ని బలోపేతం చేస్తూ, మాదిగ హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని జిల్లా అధ్యక్షులకు ఆయన దిశానిర్దేశం చేశారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య మాదిగ మాట్లాడుతూ నిత్యం మాదిగ హక్కుల సాధన కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన

ప్రజాపక్షం/జనగామటౌన్: బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ కల్పించే పోక్సో చట్టంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జనగామ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాధి మంచాల రవీందర్ అన్నారు. గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పెద్ద పహాడ్ జెడ్పి ఉన్నత పాఠశాలలో బాలికలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లలోపు బాలబాలికల రక్షణకు పోక్సో చట్టం అమలులో ఉందని, ఈ చట్టం కింద నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు పడుతాయని తెలిపారు. ఏదైనా సమస్య ఎదురైతే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని, అవసరమైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. రవీంద్ర, స్కూల్ ఇన్‌చార్జి హెచ్ఎం మల్లారెడ్డి, పిఎల్‌విలు శేఖర్, జితేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనగామను కరువు మండలంగా ప్రకటించాలి

ప్రజాపక్షం/జనగామటౌన్: జనగామ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని మాదిగ మేధావుల ఫోరం జిల్లా కో ఆర్డినేటర్ యాసారపు కరుణాకర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కరువు మండలాల జాబితాలో జనగామకు చోటు కల్పించకపోవడంతో రైతులు, ప్రజలు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. వర్షాభావంతో మండలంలోని చెరువులన్నీ ఎండిపోయాయని, సాగు, తాగునీటికి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉందని తెలిపారు. కరువు మండలంగా ప్రకటించకపోతే ప్రభుత్వాల నుంచి అందే సహాయాన్ని కోల్పోయే అవకాశం ఉందన్నారు. ఈ ఆదివారం రైతు సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. వచ్చే వారం గ్రామాలలోని చెరువులను సందర్శించి దశల వారీగా ఉద్యమం చేపడతామని కరుణాకర్ వెల్లడించారు.

ఉపాధి పనులు పరిశీలించిన గ్రామ సర్పంచ్

ప్రజాపక్షం/జఫర్‌గడ్: జఫర్‌గడ్ జాతీయ ఉపాధి హామీ పనులను షాపెల్లి గ్రామంలో వివిజి–రామ్‌జి పనులను గ్రామ సర్పంచ్ సుభాష్ చంద్రబోస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనిచేస్తున్న వారికి సతగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా పని జరిగే స్థానంలో తాగునీటినీ దగ్గర్లో ఉంచుకోవాలని అంతే కాకుండా అన్నారు. తగు జాగ్రత్త పాటిస్తూ ఉపాధి పనులు నిర్వహించాలని కూలీలను సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ హరిబాబు, పంచాయతీ సెక్రెటరీ చలపతి పాల్గొనడం జరిగింది.

ఎస్ఐకు టిడిపి శ్రేణుల సన్మానం

ప్రజాపక్షం/పాలకుర్తి : పాలకుర్తి ఎస్ఐ సృజన్ కుమార్ ను టిడిపి పార్టీ శ్రేణులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ల్యాబ్ వెంకన్న టిడిపి ఎస్సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గణపురం ఎల్లయ్య టీడీపీ జిల్లా అడహాక్ కమిటీ మెంబర్ పసులాది ఉపేందర్, ప్రధాన కార్యదర్శి గుగులోత్ రమేష్ తదితరులు ఉన్నారు.

అసంపూర్తి పనులకు ప్రారంభోత్సవమా?

సైడ్ డ్రైయిన్ పనులు పూర్తి కాకుండానే ప్రారంభించడంపై కాలనీవాసి విమర్శలు



ప్రజాపక్షం/ములుగు: అసంపూర్తిగా ఉన్న సైడ్ డ్రైయిన్ పనులకు మంత్రి సీతక్క ప్రారంభోత్సవం చేయడంపై స్థానిక కాలనీవాసి కుక్క అశోక్ విమర్శలు చేశారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని ఎస్సి కాలనీలో గురువారం ఈ ఘటన చోటు చేసుకుంది. కాలనీలో గత మే నెలలో సుమారు వంద మీటర్ల మేర సైడ్ డ్రైయిన్ నిర్మాణ పనులు చేపట్టారు. అయితే కాలువకు ఇరువైపులా మట్టి నింపకుండా అసంపూర్తిగా వదిలేశారని అశోక్ తెలిపారు. కాలువ తవ్వకాల్లో వచ్చిన మట్టిని ట్రాక్టర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించాలని పేర్కొన్నారు. మండల పర్యటనలో భాగంగా గురువారం మంత్రి సీతక్క పనులకు ప్రారంభోత్సవం నిర్వహించారని, పనులు పూర్తి కాకుండానే శిలాఫలకాన్ని ప్రారంభించడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. కాలువకు ఇరువైపులా మట్టి నింపాలని గతంలో కాంట్రాక్టర్‌తో పాటు సంబంధిత ఎఇ, డిఇలకు పలుమార్లు విన్నవించినా స్పందన లేదని ఆరోపించారు. ప్రజాధనంతో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తయ్యాయో లేదో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. పనుల నాణ్యత, పూర్తిస్థాయిపై పర్యవేక్షణ లేకుండా ప్రారంభోత్సవాలు నిర్వహించడం సరికాదని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలువకు ఇరువైపులా మట్టి నింపి పనులను పూర్తి చేయాలని అశోక్ కోరారు.

క్షమాపణ వెనుక రాజకీయ సమీకరణాలా?

కొండా సురేఖ సోషల్ మీడియా పోస్టుపై బిఆర్ఎస్ వర్గాల్లో చర్చ

ప్రజాపక్షం/నెక్కొండ: మాజీ మంత్రి కొండా సురేఖ, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు(కేటిఆర్)ను ఉద్దేశించి సోషల్ మీడియాలో క్షమాపణ కోరిన అంశం రాజకీయ చర్చకు దారితీసింది. ఈ పరిణామం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయా? అన్న ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. రాజకీయాల్లో క్షమాపణ వ్యక్తిగత వైఖరికి సంబంధించినదా? లేక మారుతున్న రాజకీయ పరిస్థితులకు సంకేతమా? అన్న చర్చ మొదలైంది. అయితే కొండా సురేఖ రాజకీయంగా ఏ పార్టీలో కొనసాగాలనుకుంటున్నారు. ఆమె క్షమాపణ వెనుక ఉద్దేశ్యం ఏమిటన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంటుంది. మరోవైపు కెటిఆర్ ఆమెను తిరిగి పార్టీలోకి తీసుకోవద్దని కొందరు బిఆర్ఎస్ అభిమానులు అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. గతంలో చోటు చేసుకున్న రాజకీయ వివాదాలు, నాయకుల మధ్య విభేదాల నేపథ్యంలో ఈ అంశంపై పార్టీ శ్రేణుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. క్షమాపణతో గత వివాదాలకు ముగింపు పలుకుతారా? లేక కొత్త రాజకీయ చర్చకు తెరలేపుతారా? అన్నది వేచి చూడాలి

మహిళా సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో రూ.10లక్షల నిధుల మంజూరు



ప్రజాపక్షం/ఖానాపురం: నర్సంపేట ఎమ్మెల్యేదొంతి మాధవరెడ్డి సహకారంతో ఖానాపురం మండలం ధర్మారావుపేట గ్రామంలో మహిళా సంఘం విఒ భవన నిర్మాణానికి గురువారంశంకుస్థాపననిర్వహించారు. మహిళ సంఘం భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యేరూ.10లక్షల నిధులు మంజూరు చేయడంతో నర్సంపేట ఎఎంసి వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ఖానాపురం పిఎసిఎస్ చైర్మన్ వల్లే శ్రీనివాస్ యాదవ్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు అవసరమైన భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామస్తులు, మహిళా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ భవనం అందుబాటులోకి వస్తే మహిళా సంఘాల సమావేశాలు, ఇతర కార్యక్రమాల నిర్వహణకు సౌకర్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాద్రాజు వెంకన్న, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముదురు కుమారస్వామి, ఉప సర్పంచ్ కొనుకటి రాజు, ఎఇజలేంద్రచారి, కొనకటి రామ్‌రెడ్డి, సత్యనారాయణ, గోనె రవీందర్, కొనుకటి మోహన్, ఎర్రబెల్లి వెంకటేశ్వర్లు, వెంకన్న, సోమయ్య, జంగిలి వెంకటేశ్వర్లు, ధర్మసూద్ బాలు, బాలకృష్ణ, భూక్య లాలు, సివి రేణుక, ప్రమీల, విఒ అధ్యక్షురాళ్లు సుకన్య, శ్రీలతతో పాటు మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

'ఛలో ఢిల్లీ'కి బయలుదేరిన మండల నాయకులు

ప్రజాపక్షం/తాడ్వాయి: మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నవంబర్ 1న ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో నిర్వహించనున్న చలో ఢిల్లీ తెలంగాణ గళం, బలం కార్యక్రమానికి బయలుదెరారు ఈ సందర్భంగా ముందుగా మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని, రాష్ట్రంలో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తూ అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం తాడ్వాయి మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూఎన్నికల సమయంలో జరిగినట్లు ఆరోపిస్తున్న అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ తక్షణమే తమ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, ఢిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించనున్నారనికేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరిస్తూ , రాజ్యాంగం, పరిరక్షణ కోసం ఈ కార్యాక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యరకమంలో సహకార సంఘం చైర్మన్ బొల్లు దేవేందర్ ముదిరాజ్ మేడారం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అరెమ్ లచ్చు పటేల్, సహకార సంఘం మాజీ చైర్మన్ పులి సంపత్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి రూ.10లక్షల విరాళం

ప్రజాపక్షం/తరిగొప్పుల: శ్రీనల్ల పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి బొబ్బాలా మాలతీ సంపత్ రెడ్డి, కుటుంబ సభ్యులు రూ.10లక్షలు విరాళంగా అందించారు. సుమారు రూ.2కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఆలయ నిర్మాణ పనులకు అవసరమైన సామాగ్రి కొనుగోలుకు ఈ విరాళం అందజేశారు. గురువారం సోలిపూర్, తరిగొప్పుల గ్రామస్థుల సమక్షంలో విరాళాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూధన్ రెడ్డి, సోలిపూర్ సర్పంచ్ శ్రీనివాస్, గ్రామస్థులు, పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలు జరుగుతున్న సంఘటనా స్థలాన్ని పరిశీలించిన : సిపి

ప్రజాపక్షం/లింగాలఘణపురం: మండలం లోని నెల్లుట్ల గ్రామం లోని ఆర్‌టిసి కాలనీ జనగామ సూర్యాపేట రహదారి బ్రిడ్జి వద్ద నిత్యం ప్రమాదం జరుగుతున్న సంఘటన స్థలాన్ని వరంగల్ కమిషనర్ శ్వేత నేషనల్ హైవే అధికారులు పరిశీలించారు. ఇట్టి విషయంపై గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ వివరాలను వారు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ, ఇక్కడ బ్రిడ్జి ఏర్పాటు చేయడంతో, బ్రిడ్జి క్రింది నుండి వచ్చే వాహనాలు యూటర్న్ చేసుకొని బ్రిడ్జి ఎక్కడంతో, జనగామ నుండి సూర్యాపేటకు వెళ్లే వాహనాలకు ఆటంకాలు కలిగి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన వరంగల్ కమిషనర్ శ్వేత కు వివరించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో, జనగామ డిసిపి బి.రాజమహేంద్ర నాయక్, అడిషనల్ ఎసిపి రాయల ప్రభాకర్, టిటిసి చేరాలు రఘునాథపల్లి రూరల్ సిఐ వేణు చిల్పూర్ ఎస్ఐబి.శ్రావణ్ కుమార్, ఆర్ఎస్ఐ నవీన్, నేషనల్ హైవే అధికారులు గ్రామ ప్రజలు, జగ్గం ఆనంద్ బత్తిని అశోక్ కుమార్ గౌడ్, మాచర్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

యాసంగిలో ఆరు తడి పంటలు సాగు చేయాలి

ప్రజాపక్షం/తరిగొప్పుల: భూగర్భజలాలు, వర్షపాతం తగ్గుతున్న నేపథ్యంలో యాసంగిలో వరి, మొక్కజొన్నకు బదులుగా ఆరు తడి పంటలు సాగు చేయాలని ఏఈవో వినయ్ కుమార్ సూచించారు. బొత్తలపర్రె గ్రామ పంచాయితి వద్ద ఖేతి బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా కుసుమలు, పొద్దుతిరుగుడు, నువ్వులు, వేరుశనగ, బొబ్బర్లు, కూరగాయలు సాగు చేయాలని రైతులకు సూచించారు. అవసరమైన విత్తనాల వివరాలు నమోదు చేసుకుంటే మండల కేంద్రంలో అందుబాటులో ఉంచుతామన్నారు. సర్పంచ్ భూక్య రవి మాట్లాడుతూ సబ్సిడీపై డ్రిప్, స్ప్రింకర్లను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి, పంచాయితి కార్యదర్శి రవీందర్, ఫీల్డ్ అసిస్టెంట్, రైతులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు వేగవంతం చేయాలి

ప్రజాపక్షం/తరిగొప్పుల: ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని ప్రకటించిన నేపథ్యంలో, గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వగలబోయిన యాదగిరిగౌడ్ కోరారు. మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023, నవంబర్ 1 నాటికి డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు నవంబర్ 6లోపు ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రతి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. సమావేశం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం: ఎస్పి శబరీష్

ప్రజాపక్షం/తొర్రూరు : పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరీష్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సాల సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పోలీసులు, స్థానికులు, యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర మరువలేనిదన్నారు. అనేకమంది పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పని చేశారని గుర్తు చేశారు. పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతీ ఒక్కరూ స్మరించుకోవాలని కోరారు. నేటి కాలంలో రక్తదానం మహాదానంగా నిలుస్తుందని, రక్తదానం మరొకరి జీవితానికి వెలుగును ప్రసాదిస్తుందన్నారు. రక్తదాతలు ప్రాణదాతలు అని, మూడు నెలలకోసారి రక్తదానం చేయడం వల్ల సదరు వ్యక్తి ఆరోగ్యంగా ఉండటంతో పాటు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న మరొకరికి ప్రాణదానం చేసిన వారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిశోర్, సీఐ గణేశ్, ఎస్ఐలు మహేందర్‌రెడ్డి, ఖాదర్‌పాషా, కట్ట మల్లు, వెంకన్న, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



ప్రజాపక్షం / నిజాంపేట : నిజాంపేట్ మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన చిమ్మ నమైన నాగరాజు అప్పులబాధతో మృతి చెందారు. ఈ విషయాన్ని స్థానిక నాయకులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంఠారెడ్డి తిరు పతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. నాగరాజు మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన కంఠారెడ్డి తిరుపతి రెడ్డి బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా ఆర్థిక సాయం అంద జేశారు. ఆయన సూచనల మేరకు స్థానిక బీఆ ర్ఎస్ నాయకులు మృతుడి కుటుంబ సభ్య లకు రూ.5 వేల నగదును అందజేశారు.

పంచాయతీ అధికారి తనిఖీ

ప్రజాపక్షం/పెద్దశంకరంపేట: పెద్దశంకరంపేట మండల పరిధిలోని కమలాపురం గ్రామంలో మెదక్ జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రా మంలో జరుగుతున్న అభివృద్ధి పనులను, ఇంకుడు గుంతల నిర్మాణానికి సంబంధించిన మార్కింగ్ పనులను పరిశీలించి పురోగతిని స మీక్షించారు. అనంతరం అంగన్వాడీ కేం ద్రాన్ని సందర్శించి పరిసరాల పరిశుభ్రత, పిల్ల లకు అందిస్తున్న సేవలు, యాప్‌లోని వివరా లను తనిఖీ చేశారు. పనులను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.

ఆటో బోల్తా పడి ఇద్దరికి గాయాలు

ప్రజాపక్షం/ రేగోడు: రేగోడు మండల కేంద్రంలోని ఆర్ ఇటిక్యాల నుండి రేగోడు మార్గమధ్యంలో శాంతప్ప మహారాజ్ ఆలయం వద్ద ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని చికిత్స కోసం జోగిపేట్ ప్రభుత్వ ఆసు పత్రికి తరలించినట్లు 108 పైలెట్ మహేష్ సిబ్బంది. తెలిపారు.

విద్యుత్ సరఫరా పరిశీలన

ప్రజాపక్షం/నర్సాపూర్: నర్సాపూర్ మండల పరిధిలోని పావంచ గ్రామంలో గురువారం నిర్వహించిన పొలంబాట కార్యక్రమంలో డిఇ శ్రీనివాస్ రైతులతో మమేకమయ్యారు. వరి పంట బోరులను పరిశీలిస్తూ, పొలాల వద్దకే వెళ్లి ఆయన వ్యవసాయానికి అందుతున్న విద్యుత్ సరఫరా తీరుతెన్నులను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రస్తుతం వేసవికాలం మాదిరిగా ఎండలు మండుతున్నప్పటికీ, వ్యవసాయానికి నిరంత రాయంగా విద్యుత్ అందుతోందని రైతులు తెలిపారు సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, మరో రెండు గంటల పాటు విద్యుత్ సమ యాన్ని అదనంగా పొడిగించినట్లయితే తమ పంటలు మరింత సులభంగా చేతికి వస్తాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ నవీన్ కుమార్, ఆపరేషన్ డిఇ శ్రీనివాస్, ఎడిఇ విజయ భాస్కర్, ఎఇ వెంకటేష్ పాల్గొన్నారు.

ఐదు గ్రామాల ప్రజలకు త్వరలో బస్సు సౌకర్యం

ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి చొరవ



ప్రజాపక్షం/మనోహరాబాద్: తూప్రాన్‌కు వెళ్లేందుకు రవాణా పరంగా ఇబ్బందులు పడుతున్న ఐదు గ్రామాల ప్రజలు, విద్యార్థుల దీర్ఘకాలిక సమస్య పరిష్కారానికి నర్సా పూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి తక్షణమే స్పందిం చారు. నర్సాపూర్ నుంచి చిన్నగోటిముక్ల, గోమారం, పర్కి బండ, గౌతోజిగూడ, పోతారం గ్రామాల మీదుగా తూప్రా న్‌కు నూతన బస్సు సౌకర్యం కల్పించాలని సంబంధిత అధి కారులను ఆదేశించారు. మనోహరాబాద్ మండలంలోని గౌతోజిగూడ, పర్కిబండ, పోతారం తదితర గ్రామాల ప్రజలు, విద్యార్థులు నిత్యం తూప్రాన్‌కు రాకపోకలు సాగించేందుకు పడుతున్న ఇబ్బందులను వివరిస్తూ బిఆర్ ఎస్ నాయకులు, గ్రామ ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శేఖర్ గౌడ్, శివంపేట మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్, మనోహ రాబాద్ మండల మాజీ అధ్యక్షుడు పురం మహేష్, పర్కి బండ సర్పంచ్ మోతి భాయ్ లక్ష్మణ్, ఉప సర్పంచ్ మహేష్, పోతారం మాజీ సర్పంచ్ మాధవరెడ్డి, మెదక్ జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు పంచమి రేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు. నాయకుల వినతిపై వెంటనే సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నర్సాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ తో ఫోన్‌లో మాట్లాడారు. సంగారెడ్డి నుంచి గజ్వేల్‌కు వెళ్లే బస్సును తూప్రాన్ మీదుగా,ఉదయం వేళల్లో నర్సాపూర్ నుంచి ఈ ఐదు గ్రామాల గుండా నడిచేలా తగిన చర్యలు తీసుకోవా లని సూచించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు త్వరలోనే బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని సంబంధిత అధికా రులు హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్ర మంలో దండుపల్లి మాజీ ఉప సర్పంచ్ మహేందర్, పర్కి బండ వార్డు సభ్యుడు కుమార్, మాజీ వార్డు సభ్యులు రాజు, సాయికుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు; జాతీయ ఎస్‌సి కమిషన్‌కు ఫిర్యాదు

కలెక్టర్, ఎస్‌పికి నోటీసులు



ప్రజాపక్షం/నిజాంపేట్: మెదక్ జిల్లాలో బతుకమ్మ, దసరా ఉత్సవాల సందర్భంగా దళితులపై జరిగిన దాడు లపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి. శంకర్ గురువారం జాతీయ, రాష్ట్ర ఎస్‌సి కమిషన్లకు ఫిర్యాదు చేశారు. మనోహరాబాద్ మండలం కోనాయిపల్లి, కుచారం, హవేలీ ఘనపూర్ మండల కేంద్రం, తూప్రాన్ మండలం కిష్టాపూర్, శివ్వంపేట మండలం నవాబుపేట గ్రామాల్లో దళితులపై దాడులు, కులవివక్ష ఘటనలు చోటుచేసుకున్నాయని శంకర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. కొన్ని ఘటనల్లో పోలీసులు నామమాత్రపు కేసులు నమోదు చేశారని, బాధితులపైనే కౌంటర్ కేసులు పెట్టారని ఆరోపిం చారు. సంబంధిత కేసుల్లో నిందితులను అరెస్టు చేసి, బాధి తులకు రక్షణ కల్పించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీబీఎఫ్ ఫిర్యాదుపై స్పందించిన జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ జిల్లా కలెక్టర్, ఎస్పీ లకు నోటీసులు జారీ చేసి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు శంకర్ తెలి పారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర నాయకులు వారి పేట లింగన్న, రాజన్న రాము తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వేపై ఎలాంటి అపోహలొద్దు

కలెక్టర్ ప్రతిమా సింగ్



ప్రజాపక్షం/మెదక్ : జిల్లాలో రీసర్వే పై గ్రామ ప్రజలకు ఎలాంటి అపోహలు వద్దని కలెక్టర్ ప్రతిమా సింగ్ గ్రామ ప్రజలకు సూచించారు. మండలంలోని ఏక్లాస్ పూర్ గ్రామంలో నిర్వహించిన భూభారతి భూముల రీ సర్వే గ్రామసభలో కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించబోయే భూభారతి రి సర్వే గురించి ఎలాంటి అపోహలు వద్దన్నారు. రీసర్వే వల్ల గ్రామంలోని భూము లకు పటిష్టంగా హద్దులు నిర్ణయించబడుతుందన్నారు. గ్రామంలో ఉన్న 718 ఎకరాల్లో సర్వే నిర్వహించి ఎలాంటి భూ సమస్యలు ఉన్న 60 రోజుల ముందు నోటీసులు ఇచ్చి పరిష్కరిస్తామని గ్రామస్తులకు తెలిపారు. ముందుగా గ్రామ సరిహద్దులు, గ్రామకంఠం, ఫారెస్ట్, అసైన్డ్, చెరువు, కుంట భూముల అనంతరం పట్టా భూములను సర్వే నిర్వహించి భూ తగాదాలు లేకుండా తీర్చిదిద్దుతామన్నారు. రైతుల భూ సమస్యల పరిష్కారానికి రీసర్వే మంచి కార్యక్రమం అని తెలిపారు. స్థానిక ప్రజల సహకారంతో గ్రామంలో ఉన్న భూమిని రీసర్వే నిర్వహించి రైతులకు అందగా ఉంటామన్నారు. ఎడి కిషన్ మాట్లాడుతూ గ్రామంలో వారం రోజుల్లో ఈ సర్వేను ప్రారంభిస్తామని ఈ కార్యక్ర మానికి ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలకాల న్నారు.ఆర్‌డిఒ రమాదేవి మాట్లాడుతూ రీ సర్వే గురించి ఎలాంటి సమస్యలున్న అధికారులు పరిష్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ తులసీరామ్, సర్పంచ్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు

కలెక్టర్ ప్రతిమా సింగ్



ప్రజాపక్షం/టేక్మాల్: గురువారం మండల కేంద్రం లోని ప్రభుత్వం జూనియర్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల సామర్థ్యాన్ని, నిర్మాణంలో ఉన్న సై న్స్ ల్యాబ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాలలో విద్యాబోధన తీరు, విద్యార్థుల హాజరు, మౌలిక వసతులు, అడిగి తెలుసుకున్నారు. వివిధ తరగతు లను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి ఉపా ధ్యాయుల బోధనా తీరును అడిగి తెలుసుకున్నారు.విద్యా ర్థుల హాజరు శాతంపై ఆరా తీస్తూ, అన్ని తరగతుల్లో వంద శాతం హాజరు నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని ఉపా ధ్యాయులను ఆదేశించారు. ముఖ గుర్తింపు హాజరు తప్పని సరి అయన స్పష్టం చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, హాస్టల్ వసతులు, ల్యాబ్ సౌకర్యాలను పరిశీలించారు. ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు తదితర విద్యుత్ పరికరాలు సక్రమంగా పనిచేసేలా చూడాలని, మరమ్మతులు అవసరమైన వాటిని వెంటనే బాగు చేయిం చాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులకు సూచించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ తులసీ రామ్ ప్రిన్సి పాల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలను సందర్శించిన వెల్దుర్తి విద్యార్థులు



ప్రజాపక్షం / వెల్దుర్తి : పుస్తక జ్ఞానంతో పాటు ఆచరణాత్మక అను భవం విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి దోహదపడుతుందని పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెల్దుర్తి ప్రధానోపాధ్యాయులు సాంబయ్య అన్నారు. వృత్తి విద్యలో భాగంగా గురువారం పాఠశా లకు చెందిన 9, 10వ తరగతి విద్యార్థులు కూచారంలోని గ్లోబల్ స్టీల్ ఇండస్ట్రీ, మనోహరాబాద్‌లోని ఐటీసీ పరిశ్రమలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరిశ్రమల్లో వినియోగించే ఆధునిక యంత్రాలు, సాంకేతిక పరికరాలు, ఉత్పత్తి ప్రక్రియలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ముడి పదార్థాల నుంచి తుది ఉత్పత్తుల తయారీ, యంత్రాల నిర్వహణ, ఉత్పత్తుల నాణ్యతను పరిశీలించే విధానాలపై అవగాహన పొందారు. తమ సందేహాలను నివృత్తి చేసుకుంటూ పారి శ్రామిక రంగం పనితీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధా నోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ, ఇలాంటి పారిశ్రామిక సందర్శనలు విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తిని పెంపొందిం చడంతో పాటు భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ఎంచుకో వడానికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. విద్యార్థులకు పరి శ్రమలను సందర్శించే అవకాశం కల్పించి సహకరించిన గ్లోబల్ స్టీల్ ఇండస్ట్రీ ఫ్యాక్టరీ మేనేజర్ ఆనంద్ జడి, మేనేజర్ శివం కారా, హెచ్ ఆర్ నరహరితో పాటు మనోహరాబాద్ మండల విద్యాధికారి వెంకట్ స్వామి గౌడ్‌కు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఉపాధ్యాయ బృందం, వృత్తి విద్యా బోధకులు రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా ఇంటికి చేరాలి

అదనపు ఎస్‌పి విక్రాంత్ కుమార్ సింగ్



ప్రజాపక్షం / మెదక్ : పోలీస్ అమరవీరుల సంస్మ రణ వారోత్సవాల్లో భాగంగా గురువారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి రాందాస్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అదనపు ఎస్‌పి విక్రాంత్ కుమార్ సింగ్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. దేశవ్యాప్తంగా పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణరక్షణ, శాంతిభద్రతల పరి రక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలక ట్టలేనివని పేర్కొన్నారు. వారి సేవలు, ధైర్యసాహసాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమన్నారు. అమరవీరుల త్యాగాలను ప్రజలకు తెలియ జేయడంతోపాటు పోలీసుల వి ధులు, వారు ఎదుర్కొనే సవాళ్లపై అవ గాహన కల్పించడమే సంస్మరణ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని తెలి పారు.ప్రతి ఒక్కరూ ఇంటి నుంచి బయటకు వెళ్లినప్పుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అదనపు ఎస్పీ సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడంతోపాటు స్ట్రాప్‌ను బిగిం చుకోవాలని, కార్లలో ప్ర యాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పిలు ప్రసన్న కుమార్, రంగ నాథ్, సిఐలు మహేష్, జా ర్జ్, కృష్ణమూర్తి, ఆర్‌ఐ శైలేందర్, ఎస్‌ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మెదక్ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

జిల్లా రైతు సంఘం నాయకుడు సర్దార్

ప్రజాపక్షం/రేగోడు: రాష్ట్రవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావం ఉన్నందున మెదక్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని రైతు సంఘం జిల్లా నాయకుడు ఎండి సర్దార్ డిమాండ్ చేశారు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రైతులు పండించిన పంటలు సగానికి సగం నష్టపోయా రని వేసవిలో పంటలు వేయొద్దని ప్రకటించిన ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. ఒక్కో ఎకరాకు రూ.30వేల చొ ప్పున నష్టపరిహారం రైతుల అకౌంట్లో జమ చేయాలన్నారు. బ్యాంకుల నుంచి తీసుకున్న రైతుల రుణాలు చేసి కొత్త రుణాలు ఇప్పించాల న్నారు. ప్రభుత్వం రైతులను పూర్తిస్థాయిలో ఆదుకోవాలని తెలిపారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



ప్రజాపక్షం/కొండాపూర్ ః విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయమూర్తి సౌజన్య సూచించారు. గురువారం కొండాపూర్ జడ్పీహెచ్ఎస్,కెజిబివి పాఠశాలల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి సౌజన్య మాట్లాడుతూ విద్యార్థులకు చట్టాల ప్రాముఖ్యతను వివరిస్తూ సైబర్ నేరాల భారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ముఖ్యంగా ఆన్లైన్ మోసాలు వ్యక్తి గత సమాచార భద్రత ,ఇంటర్నెట్ వినియోగంలో అప్రమత్తద వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎలిజిబెత్, ఎస్ ఐ సోమేశ్వరి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రవీందర్‌ను పరామర్శించిన హరీష్ రావు

ప్రజాపక్షం/కొండపాక ః దసరా పండుగ రోజున రైతుబంధు సమితి రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ దేవి రవీందర్ కారుపై జరిగిన దాడి ఘటనను తెలుసుకున్న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆయనను పరామర్శించి, ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, బక్కి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, రోజులు ఎప్పటికీ ఒకేలా ఉండవు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అరాచకాలకు పాల్పడుతూ, ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు బనాయిస్తూ, దాడులకు దిగడం కాంగ్రెస్ ప్రభుత్వ అహంకారానికి నిదర్శనం" అని విమర్శించారు. నాయకులు, కార్యకర్తల జోలికి వచ్చిన వారి పేర్లన్నీ గుర్తుంచుకుంటామని, ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన సమాధానం చెబుతామని అన్నారు. బిఆర్ఎస్ శ్రేణులకు అండగా ఉంటాం. అన్యాయాన్ని ప్రశ్నించే గొంతుకగా నిలుస్తాం అనిస్పష్టం చేశారు.

రైతు సమస్యలపై బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నిర్లక్ష్యం

ప్రజాపక్షం / గజ్వేల్ః నియోజకవర్గంలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా గుర్తించండలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి విమర్శించారు. గురువారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు సమస్యలపై అధికార, ప్రతిపక్ష పార్టీలు నిర్లక్ష్యం చేస్తుండటంతో రైతులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అలాగే మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ రిజర్వాయర్ల నిర్మాణంతో సర్వం కోల్పోయిన నిర్వాసితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ ఎర్ల నర్సింలు, గజ్వేల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగని రాజు, పట్టణ యువజన అధ్యక్షుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్ కు వినతి

వినతి సమర్పించిన ఎమ్మెల్యే చింతాప్రభాకర్



ప్రజాపక్షం/సంగారెడ్డి ః సింగూరు నీటి నిర్వహణ నుంచి రోడ్లు ఇందిరమ్మ ఇళ్ల వరకు నియోజకవర్గ సమస్యలపై సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతప్రభాకర్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు వినతి సమర్పించారు. ఈ వినతి పత్రంలో ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో సంబందిత అధికారులను అప్రత్తంగా చేసి, దాని ప్రభావం ప్రజలకు రైతులకు కలిగే నష్టాలను ముందుగానే అరికట్టేలా సమగ్ర ప్రణాళిక సిద్దం చేయాలని కోరారు. సంగారెడ్డి నియోజకవర్గంలోని పలు ప్రజా సమస్యలు అభివృద్ధి పనులు ,తాగునీరు, సాగునీరు, రహదారులు ,విద్యుత్ సంక్షేమ పథకాల అమలుపై ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్‌తో చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలు ప్రాధాన్యత క్రమంలో గు ర్తించి తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు . పలు సమస్యలపై ప్రజలను నేరుగా కలెక్టర్ వరకు తీసుకెళ్లి వారి ఇబ్బందులను వివరించారు. సింగూరు ప్రాజెక్టు నీటి నిర్వహణలో ముందుస్తు ప్రణాళిక ,దూరదృష్టి లోపించడం వ ల్ల ఉమ్మడి మెదక్ జిల్లాలో తీవ్రమైన తాగునీటి సమస్య తలెత్తే పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యే చింతాప్రభాకర్, అందోళన వ్యక్తం చేశారు. రైతులకు ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకం కింద సరఫరా అవుతున్న విద్యుత్‌తో వ్యవసాయ బోర్ల ద్వారా తొడుతున్న నీటిని బీరు ఫ్యాక్టరీలకు సరఫరా చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రస్తావించారు. రైతులకు ని రంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేలా వి ద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కో రారు. ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ,పూర్తికాని అభివృద్ధి పనులను నిధులు మంజూరు చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే చింతాప్రభాకర్ కలెక్టర్‌ను కోరా రు.

నిరుపేదలకు ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



ప్రజాపక్షం/సంగారెడ్డి ః ఆపత్కాల సమయంలో నిరుపేదలకు అపన్న హస్తం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ముత్తంగి డివిజన్ పరిధిలోని వెలిమల గ్రామానికి చెందిన పటాన్చెరు పాపయ్య ,భారత్ నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీకి చెందిన పసువుల విక్రంలు గత కొంత కాలంగా అనారోగ్యంతో భాదపడుతున్నారు. ఈ క్రమంలో మెరుగైన చికిత్స కోసం ఎమ్మెల్యే జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుండి పాపయ్యకు ఒక లక్ష 25వేలు , విక్రమ్‌కు ఒక లక్ష 50 వేల రూపాయలు మంజూరు అయ్యాయి. ఈ మేరకు గురువారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఎల్‌ఒసి పత్రాలను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు మేరాజ్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

గంగకత్వకు పూర్వ వైభవం వచ్చేలా పనులు పూర్తి

టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి



ప్రజాపక్షం/సంగారెడ్డి ః రైతులను దృష్టిలో పెట్టుకుని గంగకత్వ పనులు పూర్తి చేయాలని ,కాంట్రాక్టర్లను దృష్టిలో పెట్టుకుని చేయవద్దని జగ్గారెడ్డి అన్నారు. రూ. 37 కోట్లు తీసుకొచ్చి గంగకత్వ ఆధునీకరణ పనులు మొదలు పెట్టనున్న నేపథ్యంలో అధికారులు స్థానిక ప్రజా ప్రతినిదులు , రైతులతో కలిసి జగ్గారెడ్డి గంగకత్వను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మేలు జరిగేలా చూడటమే లక్ష్యంగా పనులు చేపట్టాలన్నారు. కాంట్రాక్టర్లను దృష్టిలో పెట్టుకొని పనులు చేయవద్దన్నారు. ఈ పనులన్ని పూర్తి అయితే 3,300 ఎకరాల్లో ఆయకట్టు ప్రయోజనం దక్కుతుందన్నారు.

'సురక్షిత బచ్చన్ అభియాన్' అవగాహన కార్యక్రమాలు



ప్రజాపక్షం/సంగారెడ్డి ః సురక్షిత బచ్చన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బాలల హక్కుల పరిరక్షణ భద్రత , బాలలపై జరిగే నేరాల నివారణపై అవగాహన కల్పించేందుకు సంగారెడ్డి జిల్లాలోని వివిధ పాఠశాలల్లో దేశ వ్యాప్త పాఠశాలల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా న్యాయమూర్తులు ,న్యాయాధికారులు పలు పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు బాలల రక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోక్సో అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి శ్రీలేఖ , జెడ్‌పిహెచ్ఎస్ కందిపాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. సీనియర్ సివిల్ జడ్జీ డివిఆర్ తేజో కార్తీక్ సంగారెడ్డిలోని మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాల, అదనపు సీనియర్ సివిల్ జడ్జీ దీప్తీ సంగారెడ్డిలోని డాపోడిల్స్ హైస్కూల్‌లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. అదే విదంగా జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ధనలక్ష్మి అక్షర పాఠశాలలో ప్రత్యేక మొబైల్ కోర్టు న్యాయమూర్తి దుర్గారాణి సంగారెడ్డిలోని ఢిల్లి సెకండరీ పాఠశాల హైస్కూల్‌లో విద్యార్థులకు బాలల హక్కులు వ్యక్తిగత భద్రత రక్షణపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమాల్లో బాలలపై జరిగే హింస లైంగిక వేధింపులు , దోపిడీ, ఇతర అనుచిత చర్యలను నివారించాల్సిన అవసరాన్ని వివరించారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ వ్యక్తి గత భద్రత ఆన్‌లైన్ భద్రత బాలల హక్కులు బాలల రక్షణకు సంబంధించిన చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించార. ఏదైనా అసురక్షిత పరిస్థితి ఎదురైనప్పుడు భయపడకుండా తల్లి దండ్రులు ఉపాధ్యాయులు సంబదిత అధికారులు సహాయం తీసుకోవాలని సూచించారు.

రాహుల్ సభకు ఢిల్లీ వెళ్లిన కాంగ్రెస్ నాయకులు



ప్రజాపక్షం/సంగారెడ్డి ః ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగే రాహుల్ గాంధీ బహిరంగ సభకు హాజరయ్యేందుకు సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బస్సుల్లో బయలుదేరారు. సంగారెడ్డి ఐబి వద్ద అర్ధరాత్రి దాటిన తర్వాత టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. సదాశివపేట మండలం నుంచి సిడిసి చైర్మన్ రామ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సిద్దన్న ,శ్రీనివాస్, యాదవ్‌లతో కలిపి మొత్తం 46 మంది బయలుదేరారు. కొండాపూర్ మండలం నుంచి ఆత్మ చైర్మన్ ప్రభు, నాయకులు నర్సింహా రెడ్డి, మాల్లారెడ్డిలతో కలిసి 26 మంది ఢిల్లీ పయనమయ్యారు. బస్సుల ప్రారంభ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్, ముదిరాజ్ ,శ్రీహరి,సుదీర్, తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



ప్రజాపక్షం/కొండాపూర్ ః మండల పరిధిలోని సైదాపూర్ గ్రామంలో సర్పంచ్ రాధిక రామాగౌడ్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులతో ప్రజలకు నిత్యవసర వస్తువులు, రేషన్ బియ్యం సక్రమంగా అందుతాయన్నారు. సైదాపూర్ కాంగ్రెస్ నేత ఫర్వేజ్ మాట్లాడుతూ ఆకలి తీర్చడానికి ఇందిరమ్మ రాజ్యంలో ప్రభుత్వం స్మార్ట్‌రేషన్ కార్డులను అందజేసిందన్నారు. పేద ప్రజలు పస్తులు ఉండకుండా సన్న బియ్యం అందించడం లక్ష్యంగా ప్రభుత్వం స్మార్ట్ స్టేషన్ కార్డులను తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంపత్‌కుమార్, జిపిఒ, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, రేషన్ డీలర్ శంకర్, వార్డు మెంబర్లు ఉన్నారు.

ఉద్యాన పంటల సంరక్షణపై రైతులకు అవగాహన



ప్రజాపక్షం/సంగారెడ్డి ః తక్కువ వర్షపాతం నమోదవుతున్న ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఉద్యాన పంటలను సంరక్షించుకోవడం నీరు, ఎరువులను సమర్థవంతంగా వినియోగించుకోవడంపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో కోహీర్ మండలం వెంకటాపూర్ రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యంగా ఆయిల్ పామ్,ఆలు పంటలు, సాగు చేస్తున్న రైతులకు పంటల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి సోమేశ్వరావు మాట్లాడుతూ తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ పంటలకు అవసరమైన నీటిని సకాలంలో అందించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సూక్ష్మ సేద్య పథకాలను సద్వినియోగం చేసుకొని డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటిని సమర్థవంతంగా వినియోగించుకవాలని తెలిపారు. పంటల సాగులో మల్చింగ్ విదానాన్ని ఆవలంభించడం ద్వారా నేలతో తేమను కాపాడుకోవడంతో పాటు పంటల పెరుగుదలకు అనుకూల పరిస్థితులు కల్పించవచ్చని వివరించారు. మల్చింగ్ విదానాన్ని ప్రోత్సహించేందుకు అర్హులైన రైతులకు ఎకరానికి రూ. 3వేలు చొప్పున సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. జహీరాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు వైద్యనాథ్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో నీటి యాజమాన్యంతో పాటు ఎరువుల యాజమాన్యానికి కూడా ప్రాదాన్యత ఇవ్వాలని సూచించారు. ఉద్యాన శాఖ అధికారులు సూచించే పంటల వారి సలహాలను పాటిస్తూ పంట అవసరాలకు అనుగుణంగా నీరు ఎరువులను వినియోగించుకోవాలని తక్కువ వర్షపాతం కారణంగా పంటలకు నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డివిజన్ ఉద్యాన శాఖ అధికారులు పండరి, కోహీర్ ఉద్యాన అధికారి సునీత , వ్యవసాయ అధికారి నవీన్, వ్యవసాయ విస్తరణ, అధికారి ప్రశాంత్ జహీరాబాద్, ఉద్యాన అధికారులు విఠల్, రవీందర్, శైలజ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డ్రిప్ కంపెనీ ప్రతినిధులు ఇతర సంబందిత అధికారులు రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: జగదేపూర్‌లోని బచ్చలిగూడ ఎంపిపిఎస్ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు విరాళంగా అందజేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా కార్పొరేట్ విద్యార్థులకు దీటుగా క్రీడాల్లో రాణించేందుకు వారిని ప్రోత్సహించేందుకు గురువారం దాతలు బాలమణి, సత్తయ్యలు క్రీడా దుస్తులను అందజేయగా పాఠశాల హెచ్ఎం అంకం వేంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సంధ్య, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మమత దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా స్థాయి క్రీడాపోటీల్లో మద్దూరు విద్యార్థుల ప్రతిభ

ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట : విద్య, క్రీడా రంగాల్లో ప్రతిభను చాటుతూ, మద్దూరు మండల విద్యార్థులు ముందుకు దూసుకుపోతున్నారు. తెలంగాణ రైజింగ్ 2047లో భాగంగా సిద్దిపేట జిల్లా స్థాయిలో నిర్వహించిన స్పీడ్ వాకింగ్ క్రీడా పోటీల్లో మద్దూరు మండల కేంద్రానికి చెందిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 8వ తరగతి చదువుతున్న తలరి జోష్ణవి అద్భుతమైన ప్రతిభ కనబరిచి ప్రథమ, మ్యూజికల్ చైర్‌లో ద్వితీయ బహుమతులు గెలువగా, ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న గుజరాతి స్వామి ఎలిమెంటరీ స్థాయి స్పీడ్ వాకింగ్‌లో ప్రథమ బహుమతిని సాధించాడు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి వరదరాజులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్వప్న, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామేశ్వర్ రెడ్డి మరియు ఐఆర్‌పీలు లక్ష్మన్, మనీషా, స్పెషల్ ఎడ్యుకేటర్ రాజశేకర్ మద్దూరు గ్రామ సర్పంచ్ దామర మల్లేశం, మండలంలోని ఆయా గ్రామాల క్రీడాకారులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్వప్న మాట్లాడుతూ, క్రీడాకారులకు ప్రజాప్రతినిధులు, దాతలు మరింత ప్రోత్సాహం అందించాలని ఆకాంక్షించారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాపక్షం / గజ్వేల్: హంస హోమియోపతి మెడికల్ కాలేజ్, అండ్ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం ఆలీనగర్ లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం, మహిళలకు రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. సంస్థ డైరెక్టర్లు డాక్టర్ ఉమేష్ కుమార్, డాక్టర్ పద్మజ నేతృత్వంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ బాబు, ప్రొఫెసర్ డాక్టర్ నూరుస్ సహర్ ఖాన్ చేపట్టగా, ఈ శిబిరంలో సర్పంచ్ శ్రీనివాస్, కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. డాక్టర్ రేవంత్, డాక్టర్ శోభారాణి, డాక్టర్ సంగీత తదితరులు వైద్య సేవలు అందించగా, 30 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే 104 మంది మహిళలకు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించి స్క్రీనింగ్ పరీక్షల్లో భాగస్వామ్యం కల్పించారు. రొమ్ము క్యాన్సర్ లక్షణాలను ముందుగానే గుర్తించడం, స్వీయ పరీక్షల ప్రాముఖ్యత, అనుమానాస్పద లక్షణాలు కనిపించినప్పుడు వైద్యులను సంప్రదించాలని వారు స్పష్టం చేశారు. గ్రామీణ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, మహిళలకు ఆరోగ్య సేవలు చేరువ చేయడం, రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. సమాజ ఆరోగ్య పరిరక్షణకు హంస హోమియోపతి మెడికల్ కాలేజ్ కృషి చేస్తోందని డాక్టర్ ఉమేష్ కుమార్ పేర్కొన్నారు.

సిద్దిపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు నీరుడి స్వామి



ప్రజాపక్షం / గజ్వేల్: సిద్దిపేట జిల్లాను తక్షణమే కరువు సిద్దిపేట జిల్లాగా ప్రకటించి, నష్టపోయిన రైతులకు న్యా యం చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు నీరుడి స్వామి డిమాండ్ చేశారు. గురువారం ఆ యన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ లు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించిన నివేదికలు అధికారుల నుండి తెప్పించుకోవాలని కోరారు. ఎల్ నినో ప్రభావం, తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా 2026 ఖరీఫ్ సీజన్‌లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని సిద్దిపేట జిల్లాను కూడా కరువు జిల్లాగా జాబితాలో చేర్చాలని కోరారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం సిద్దిపేట జిల్లాలో వర్షపాతం లోటు నమోదైనప్పటికీ యంత్రాంగం నిర్లక్ష్యం చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కరువు పరిస్థితులకు సంబంధించిన అంశాలను పరిశీలించాలని, వాస్తవ పరిస్థితులను కూడా అధికారులు క్షేత్రస్థాయిలో సమీక్షించాలని విజ్ఞప్తి చేశారు. తీవ్ర వర్షాభావంతో పంటలు దెబ్బతిని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పునఃపరిశీలన చేయాలని కోరారు. జిల్లాలో వర్షపాతం, పంటల పరిస్థితి, సాగునీటి లభ్యత, పంట నష్టాలపై సమగ్ర సర్వే నిర్వహించాలని చెప్పారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అర్హులైన రైతులకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని నీరుడి స్వామి వివరించారు.

బ్యాంకింగ్ సేవలు అందించడంలో పంచాయతీ ప్రతినిధులదే కీలక పాత్ర

ఆర్‌బిఐ జనరల్ మేనేజర్ ఎంజి సుప్రభాత్



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు బ్యాంకింగ్ సేవలు సమర్థవంతంగా అందించడంలో గ్రామ పంచాయతీ ప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ ఎంజి సుప్రభాత్ తెలిపారు. సిద్ధిపేట జిల్లాలో ఆర్థిక సమ్మిళితత్వం,ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం సిద్ధిపేటలోని ఐటి టవర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ బి హరిబాబుతో కలిసి ఆయన మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాత్ర,విధులు,బ్యాంకింగ్ రంగ నియంత్రణలు,బ్యాంకింగ్ సేవలపై ప్రజలకు ఉండాల్సిన అవగాహన,వినియోగదారుల హక్కులు,సురక్షితమైన బ్యాంకింగ్ విధానాల గురించి తెలిపారు. లీడ్ బ్యాంక్ పథకం లక్ష్యాలు, జిల్లాలో బ్యాంకుల సమన్వయంతో చేపడుతున్న కార్యక్రమాలు, ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, ఆర్థిక సమ్మిళితత్వం, అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకు ఖా తాలు, బీమా, పెన్షన్ పథకాలు,రుణ సదుపాయాలను అందించడంలో గ్రామ పంచాయతీల సహకారం అవసరమని అన్నారు. వ్యవసాయం,అనుబంధ రంగాలు,గ్రామీణాభివృద్ధికి సంబంధించిన వివిధ సబ్సిడీ పథకాలు,బ్యాంకు రుణ సదుపాయాలు,అర్హత ప్రమాణాలు,అందుబాటులో ఉన్న ఆర్థిక సహాయ అవకాశాల గురించి వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ పథకాలు, బీమా, పెన్షన్ మరియు వ్యవసాయ రుణ సదుపాయాలు చేరేలా బ్యాంకు అధికారులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. గ్రామస్థాయిలో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడంతో పాటు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, అర్హులైన లబ్ధిదారులను బ్యాంకింగ్ సేవలతో అనుసంధానం చేయడం, గ్రామీణ ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యంగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు యశ్వంత్ సాయి,కిరణ్, సిద్దిపేట జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ బి హరిబాబు, 55 గ్రామాల సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు, వివిధ బ్యాంకుల ప్రాంతీయ అధిపతులు,బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

కొండపాక మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

సిపిఎం మండల కార్యదర్శి బాల నరసయ్య



ప్రజాపక్షం/కొండపాక : ఉమ్మడి కొండపాక మండలంను కరువు మండలుగా ప్రకటించాలని, ఉమ్మడి మండలాని రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం ఉమ్మడి కొండపాక మండల కమిటీ డిమాండ్ చేస్తుంది. వెలికట్ట ఎక్స్ రోడ్ వద్ద విలేకరులతో సిపిఎం ఉమ్మడి మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో కొండపాక, కుకునూరు పల్లి మండలాలు లేకపోవడం అన్యాయమని వెంటనే కరువు మండల్ గా ప్రకటించాలని మండలంలో వర్షపాతంత లేక ఎక్కడా నీళ్లు లేకుండా పోయాయన్నారు. మండలంలోని మల్లన్న సాగర్ ప్రాజెక్టు ఉందని అయినా పంటలకు నీరు అందడం లేదని ప్రాజెక్టులు నింపి రైతులకు నీరు అందించాలని అన్నారు. వర్షాలు కురవక కరెంటు సరిగ్గా రాకపోవడంతో పంటలు ఎండిపోయాయని వానకాల పంటలను రైతులు వేసిన సమయంలో ఎల్ నినో ప్రభావంతో వర్షాలు సరిగ్గా పడలేదని వర్షపాతం తక్కువ నమోదు అయిందన్నారు. ఎల్నీనోతో వత్తి పంటల దిగుబడి ఎకరాకు మూడు నాలుగు క్వింటాళ్ళ కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు పూర్తిగా అప్పుల ఊబిలో కోరుకుపోయినారని అన్నారు. వానకాలం పంటలను రైతులు వ్యయ ప్రయాసలు కోర్సునీ గట్టెక్కించుకోగా యాసంగిలో గుంట వరి పొలం కూడా పారదన్నారు. ప్రభుత్వం స్పందించి రైతుల యొక్క రుణలు మాఫీ చేయాలని కోరారు. వెంటనే ఉమ్మడి మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి అర్హులైన రైతులకు నష్టపరిహారం, ప్రభుత్వ సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఉమ్మడి మండల కమిటీ సభ్యులు తటోజు రవీంద్రచారి, కనకచారి, నాయకులు భూమని మల్లయ్య పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

ప్రజాపక్షం/బెజ్జంకి: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షనమే ప్రారంభించాలని సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో వరి కోతలు ప్రారంభమై పది రోజులు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక పోవడం సిగ్గు చేటని అన్నారు. ఇప్పటికైనా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తక్షనమే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సిపిఎం పక్షాన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సాయికృష్ణ,బోనగిరి లింగం,సంఘం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆపన్నులకు అండగా సిఎం సహాయ నిధి



ప్రజాపక్షం/కొమురవెల్లి: ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సిఎం సహాయ నిధి ఆర్థిక భరోసాగా నిలుస్తోందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన ఎక్కలదేవి లక్ష్మీ కి రూ.13,000, కాపర్తి కృష్ణమూర్తికి రూ.45,000 చొప్పున ప్రభుత్వం మంజూరు చేసిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం బాధిత కుటుంబాలకు అందజేశారు. చెక్కులను సంబంధిత బ్యాంకు ఖాతాల్లో జమ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్థిక సాయం మంజూరుకు సహకరించిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి బాధిత కుటుంబాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం, వారి కష్టాల్లో అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సిలివేరు సిద్ధప్ప, ఏర్పుల మహేష్, గొల్లపల్లి ఆంజనేయులు, గొల్లపల్లి కిష్టయ్య, పోతుగంటి శ్రీనివాస్, సిలివేరు కనకమల్లేష్, గొల్లపల్లి నాగరాజు, పోట్ల చెరువు తిరుపతి, మారగోని రాజు గౌడ్, అంబడిపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పోక్సో కేసులపై అవగాహన



ప్రజాపక్షం/చేర్యాల : సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు చేర్యాల కోర్టు పరిధిలోని కస్తూర్బా బాలికల కళాశాలలో నిర్వహించిన సురక్షిత్ బచ్చన్ అభియాన్ అవగాహన కార్యక్రమంలో స్థానిక చేర్యాల కోర్టు న్యామూర్తి బానోత్ శ్రీరామ్ పాల్గొని మాట్లాడుతూ... రోజురోజుకు సమాజంలో లైంగిక నేరాలు పెరిగిపోతున్నాయని అన్నారు. పోక్సో చట్టంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. బాలలపై లైంగిక నేరాలకు పాల్పడితే పోక్సో చట్టం కింద కఠిన శిక్షలు అమలవుతాయని న్యామూర్తి బానోత్ శ్రీరామ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆరేళ్ల వీర మల్లయ్య, జనరల్‌సెక్రటరీ మెరుగు రమేష్, సీనియర్ న్యాయవాదులు భూమిగారి మనోహర్, రిక్కల రామకృష్ణా రెడ్డి , చేర్యాల సీఐ బానోత్ రమేష్ నాయక్, ఎస్ఐ గూడ అపూర్వ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు నీటి వనరులను కాపాడుకోవాలి



ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట : ఎల్ నినో ప్రభావంతో ఎదురయ్యే కరువు పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ సాంస్కృతిక సారధి కళా బృందం మద్దూరు మండలం గాగిళ్లాపూర్ గ్రామంలో ఆట పాటలు, నాటికల ద్వారా చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఇట్టబోయిన కనుకచంద్రం, మాట్లాడుతూ, గ్రామంలో ప్రతి ఒక్కరు ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలని, నీటిని వృధా చేయరాదని, ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి, జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి బిజ్జురి రవికుమార్, తెలంగాణ సాస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ జి.వి. వెన్నెలక్క ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వహకులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, తెలంగాణసాస్కృతిక సారధి గజ్వేల్ బృందం లీడర్ పిల్లిట్ల శ్యామ్, పుల్లూరు యాదగిరి, పిన్నింటి రత్నం, ధూల్మిట్ట గద్దర్ గెంటే మరి ప్రసాద్, ఎన్. కనుకయ్య, పి. శ్రీనివాస్, ఎ. సిద్దులు, డప్పు తండ బిక్షపతి, బండారు నర్సయ్య, పద్మ, శైలజ, మమత, గ్రామ మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొనారు.

సైబర్ క్రైమ్, పోక్సో చట్టంపై అవగాహన



ప్రజాపక్షం / వేలేరు : వేలేరు,ఎర్రబెల్లి జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి మొగిళిచెర్ల చంద్రమౌళి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డిఎల్ఎస్ఎ)సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం ఎస్ఐనరేష్ సైబర్ క్రైమ్,పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈసంధర్భంగా విద్యార్థులకు ఆన్లైన్ మోసాలు,సైబర్ వేధింపులు,నకిలీ సోషల్ మీడియా ఖాతాలు,వ్యక్తిగత సమాచార దుర్వినియోగం,అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు,పాస్వర్డ్లు,ఓటీపీలు,ఫోటోలను పంచుకోవద్దని సూచించారు.సైబర్ నేరాల బారిన పడితే వెంటనే సంబందిత అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలుపుతూ బాలల భద్రత,లైంగిక వేధింపుల నుంచి రక్షణ, పోక్సో చట్టంలోని నిబంధనల గురించి వివరించారు.పిల్లలపై లైంగిక వేదింపులు జరిగినప్పుడు ఆలస్యం చేయకుండా సంబందిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.కార్యక్రమంలోఎస్ఐ నరేష్,ఎంఇఒ చంద్రమౌళి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థినీ,విద్యార్థులు పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి సర్పంచ్ సహాయం

ప్రజాపక్షం/కమలాపూర్:కమలాపూర్ మండలంలోని వంగపల్లి గ్రామ సర్పంచ్ నకిర్త రాజు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో ఎవరు చనిపోయిన వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేసేందుకు తూచా తప్పకుండా పాటించడం పట్ల గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఇటీవల గ్రామానికి చెందిన పెనుకుల ఐలయ్య మృతి చెందగా వారి కుటుంబానికి గ్రామ సర్పంచ్ నకీర్త రాజు 75 కిలోల బియ్యం అందజేసి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. సర్పంచ్ వెంట గ్రామస్థులు పాల్గొన్నారు.

మిడతపల్లి నర్సయ్య కళాకారుని సంతాప సభ



ప్రజాపక్షం/లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన సీనియర్ కళాకారుడు మిడతపల్లి నర్సయ్య గత కొద్ది రోజుల క్రితం మృతి చెందగా గురువారం సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ జిల్లా సంస్కృతిక సేన జిల్లా అధ్యక్షుడుబోయిని శ్రీనివాస్ పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. నర్సయ్య ఆత్మ శాంతి కోసం వారు పాటలు పాడారు. ఈ సంతాప సభలో జనగామ జిల్లా ఉపాధ్యక్షులు కాళ్ల శ్రీనివాస్, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిల నర్సయ్య, మిడతపల్లి పరశురాములు, బచ్చన్నపేట అధ్యక్షులు నర్సింగ రావు, రాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జనగణనలో కులగణన చేపట్టాలి

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జనగణనలో కులగణనను తప్పనిసరిగా చేపట్టాలని ఎఐకెఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.దేశంలోని వివిధ సామాజిక వర్గాల జనాభా, వారి సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితులకు సంబంధించిన సమగ్ర సమాచారం అందుబాటులోకి రావాలంటే కులగణన అవసరమని పేర్కొన్నారు.హన్మకొండ రాంనగర్ సిటీ మహిళా డిగ్రీ కళాశాల లో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బిఎల్ఎఫ్) హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిరౌండ్ ్టరౌండ్ సమావేశానికి ముఖ్య అతిథిగా వల్లెపు ఉపేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం సాధించాలంటే వివిధ కులాల జనాభా ఎంత ఉంది, ఆయా వర్గాలు విద్య, ఉద్యోగాలు, ఉపాధి, ఆర్థిక వనరులు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి రంగాల్లో ఏ స్థితిలో ఉన్నాయో తెలియజేసే విశ్వసనీయమైన గణాంకాలు అవసరమని అన్నారు. బిసిలు, ఎస్సిలు, ఎస్టిలు, ఇతర సామాజిక వర్గాల అభివృద్ధికి సంబంధించిన నిర్ణయాలు వాస్తవ గణాంకాల ఆధారంగా ఉండాలని, కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జనగణనలో కులాలవారీగా జనాభా వివరాలను శాస్త్రీయంగా సేకరించాలని కోరారు.సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడానికి, అభివృద్ధి ఫలాలు సమానంగా అందించడానికి, రాజ్యాంగం నిర్దేశించిన సామాజిక న్యాయ లక్ష్యాలను సాధించడానికి కులగణన దోహదపడుతుందని పేర్కొంటూ, కేంద్ర ప్రభుత్వం ఈ దిశగా స్పష్టమైన చర్యలు తీసుకోవాలని చిరంజీవులు డిమాండ్ చేశారు. యంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి,భారత్ బచావో రాష్ట్ర అడ్వైజర్ డాక్టర్ రాజ్ మహమ్మద్, ప్రవీణ్,గడ్డం నాగార్జున, మాలోతు రాజేష్ నాయక్, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే, జ్యోతి రావు పూలేసంఘ రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్, మంద బద్రయ్య, మొగిలి శ్రీనివాసరావు, యూఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మనోజ్ హాజరై మాట్లాడారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాపక్షం/చిట్యాల: చిట్యాల మండలంలోని వెంచరామి గ్రామంలో మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి గురువారం పర్యటించి అనారోగ్య బాధితులను, మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గుర్రం రవీందర్ ఇటీవల పాముకాటుకు గురై చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న విషయం తెలుసుకున్న గండ్ర వెంకటరమణారెడ్డి ఆయన ఇంటికి వెళ్ళి పరామర్శించారు. రవీందర్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యం చెప్పారు. అదేవిధంగా, అదే గ్రామానికి చెందిన పబ్బ రవి, మరిబోజు



రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి నివాసాలకు వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు తన సానుభూతిని తెలిపారు.

2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశమే లక్ష్యం

ప్రజాపక్షం/భూపాలపల్లి: విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించడంతోపాటు, దేశభక్తి, సామాజిక బాధ్యతలను పెంపొందించి, భారతదేశ అభివృద్ధిపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో భూపాలపల్లిలోని షైన్ హైస్కూల్ ఆధ్వర్యంలో ఇండియా ఇన్ 2047e అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించినట్లు కరస్పాండెంట్ అనిశెట్టి భానుచందర్ తెలిపారు. ఈ పోటీలో విద్యార్థులు 2047 నాటికి భారతదేశం ఎలా ఉండాలి.? దేశం సాధించాల్సిన అభివృద్ధి, విద్యారంగంలో సాధించాల్సిన పురోగతి, శాస్త్రసాంకేతిక రంగంలో స్వావలంబన, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత, ఆర్థిక అభివృద్ధి, యువత పాత్ర వంటి అంశాలపై తమ ఆలోచనలను వ్యాసాల రూపంలో వ్యక్తీకరించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే లక్ష్యానికి అనుగుణంగా విద్యార్థుల్లో అవగాహన కల్పించడమే ఈ పోటీ ప్రధాన ఉద్దేశమని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. దేశ భవిష్యత్తు నిర్మాణంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని, చిన్నతనం నుంచే జాతీయ భావాలు, సామాజిక స్పృహ, దేశాభివృద్ధిపై బాధ్యతాయుతమైన ఆలోచనలు అలవర్చుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు, దేశ ప్రగతికి దోహదపడే ఆలోచనలను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా సమకాలీన అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.



రాయపర్తిని కరువు మండలంగా ప్రకటించాలి

ప్రజాపక్షం/రాయపర్తి: రాయపర్తి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని బిసి హక్కుల సాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమితి మండల అధ్యక్షుడు రావుల అనిల్, గౌరవ అధ్యక్షుడు గజవెల్లి అనుప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లా ఎల్లగౌడ్ మాట్లాడుతూ ఎల్నినో ప్రభావంతో మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, అయినప్పటికీ ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో రాయపర్తికి చోటు కల్పించకపోవడం బాధాకరమని అన్నారు. రైతుల పరిస్థితులను పరిగణనలోని తీసుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. మండలంలో సాధారణ వర్షపాతం 793.2 మిల్లీమీటర్లు కాగా, ఈ ఏడాది 650.5 మిల్లీ మీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైందని తెలిపారు. సాధారణ వర్షపాతంతో పోలీస్తే 20 శాతానికి పైగా లోటు ఉందని పేర్కొన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోతుండడంతో పంటలకు నీరందక వరి పంటలు సైత ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక అందించడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు తగిన చొరవ చూపడం లేదని విమర్శించారు. వరంగల్ జిల్లాలోని పలు మండలాలు కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో రాయపర్తిని కరువు మండలాల జాబితాలో చేర్చకపోవడానికి కారణమేంటని ప్రశ్నించారు. అక్టోబర్ 24న జీవో ఎంఎస్ 3 నవంబర్ 2026 ద్వారా విడుదల చేసిన కరువు మండలాల జాబితాను పునఃపరిశీలించాలని, అక్టోబర్ 31న కేంద్ర ప్రభుత్వానికి పంపించే జాబితాలో రాయపర్తితో పాటు అర్హత ఉన్న ఇతర మండలాలను చేర్చాలని డిమాండ్ చేశారు. మండలంలో వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితి, పంట నష్టాలను సమగ్రంగా పరిశీలించి శాస్త్రీయమైన నివేదికను ప్రభుత్వానికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి పాము మనోహర్, దేశబోయిన ఉపేందర్, కంది ప్రభాకర్, ఆకుల సమ్మయ్య, చిట్యాల వెంకటేశ్వర్లు, పేరాల సదానందం, చిదురాల శ్రీనివాస్, ఉల్లెంగుల సుధాకర్, సతీష్, బొందాలు, తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వ్యక్తికి అండగా రంజిత్‌రెడ్డి

ప్రజాపక్షం/నెక్కొండ: ఆపదలో ఉన్న వ్యక్తికి అర్ధరాత్రి వేళ స్పందించి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ తండాకు చెందిన భూక్య వీరు తీవ్ర అనారోగ్యంతో నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో చేరిన విషయం తెలుసుకున్న రంజిత్‌రెడ్డి వెంటనే స్పందించారు. మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీ రామానందన్‌ను ఆసుపత్రికి పంపించి బాధితుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. దీనితో ఆసుపత్రికి చేరుకున్న చైర్మన్ బాధితుడిని, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆపద సమయంలో స్పందించి అండగా నిలిచిన రంజిత్‌రెడ్డి, పెండెం లక్ష్మీ రామానందన్‌కు బాధిత కుటుంబ సభ్యులు, నెక్కొండ తండా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సి వర్గీకరణతో నేతకానీలకు తీవ్ర అన్యాయం

ప్రజాపక్షం/మంగపేట : తెలంగాణ రాష్ట్రంలో ఎస్సి వర్గీకరణలో ఎస్సిలలో ఉపకులమైన అత్యధిక జనాభ కలిగిన నేతకాని కులానికి తీవ్రమైన అన్యాయం జరిగింది. ప్రభుత్వం నేతకాని జాతికి తీవ్ర అన్యాయం చేసింది అని కాంతారావు మండిపడ్డారు ముఖ్యంగా విద్యా ఉద్యోగ రంగాలలో మా జాతి విద్యార్థులు పూర్తిగా నష్టపోవటం జరుగుతుంది. ఇలానే జరిగితే నేతకాని కులం మనుగడకే ప్రమాదం పొంచి ఉంది రాజకీయ రంగాలలో కూడా రాజకీయ పార్టీలు నిర్లక్ష్యానికిగురి చేయడం జరుగుతుంది రాష్ట్రంలో నేతకాని కుల జనాభా ప్రకారం మాకు వర్గీకరణలో న్యాయం చేయాలని ప్రభుత్వానికి తెలుపుతున్నాము. ఇప్పటికైనా నేతకాని జాతిలోని విద్యార్థులు మేదావులు ఉద్యోగస్తులు రాజకీయ నాయకులు మహిళలు కులసంఘ నాయకులు బాబా సాహెబ్ అంబేద్కర్ చూపిన రాజ్యాంగ మార్గంలో పోరాటాలు చేసి మన జాతి హక్కులు కాపాడుకోవలసిన సమయం వచ్చిందని లేనియెడల అన్ని రంగాలలో మనం నష్ట పోతామని మన కుల ఉనికి కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని, పటిష్టమైన ఉద్యమ కార్యాచరణ తోనే హక్కులు సాధించ గలమని తెలంగాణ రాష్ట్ర నేతకాని పరిరక్షణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దిగోండ కాంతారావు తెలిపారు.

పురుగుల మందు తాగి యువకుడి మృతి

ప్రజాపక్షం/చిట్యాల: భార్యాభర్తల మధ్య తలెత్తిన విభేదాలతో మనస్తాపానికి గురైన ఓ యువకుడు పురుగుల మందు తాగి మృతి చెందిన ఘటన మండలంలోని జడలోపేట శివారు గాంధీనగర్‌లో చోటు చేసుకుంది. చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం గాంధీనగర్‌కు చెందిన బోనగిరి భద్రయ్య కుమారుడు తేజ(26)కు నాలుగేళ్ల క్రితం చేల్పూర్‌కు చెందిన స్పందనతో వివాహమైంది. వీరికి మూడేళ్ల కుమారుడు ఉన్నాడు. నెల రోజుల క్రితం భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో స్పందన తన పుట్టింటికి వెళ్లింది. భార్యను తిరిగి కాపురానికి రావాలని తేజ పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ ఆమె రాకపోవడంతో మనస్తాపానికి గురైనట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో బుధవారం రాత్రి 8గంటల సమయంలో ఇంట్లో గుర్తు తెలియని పురుగుల మందు తాటి అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన తల్లి సరమ్మ పక్కింటి వ్యక్తి బండారి సాయికుమార్‌కు సమాచారం అందించింది. ఆయన వెంటనే 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయడంతో తేజను భూపాలపల్లిలోని వంద పడకల ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి 11.05గంటలకు మృతి చెందాడు. మృతుడి తండ్రి భద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. తన కుమారుడి మృతిపై ఎవరి మీద అనుమానం లేదని ఫిర్యాదుదారు పేర్కొన్నట్లు వెల్లడించారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని ఎస్ఐ పోచంపల్లి సతీష్ తెలిపారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటా

ప్రజాపక్షం/రాయపర్తి: మండలంలోని పెరికేడు గ్రామానికి చెందిన మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్ తల్లి బండి రామక్క ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆమె చిత్రపటానికి గురువారం పాలకుర్తి ఎంఎల్ఏ మామిడాల యశస్విని రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్, పిరని ప్రవీణ్, ఉబ్బని నవీన్, పాల్గొన్నారు.